
RNI NO. TELTEL/2022/83470 ●manasakshi.in

# మనసాక్షి
మీకోసం

తెలుగు దినపత్రిక
ఎడిటర్: మల్లె నాగిరెడ్డి


సీఎం రేవంత్‌తో మిథాలి మధుస్మిత భేటీ
2లో


నర్సాపురం ఎంపీడీఓ అదృశ్యంపై
సీఎం చంద్రబాబు ఆరా...
2లో

నల్గొండ | హైదరాబాద్ | సంపుటి : 2. సంచిక :300 | శుక్రవారం 19 జూలై 2024 | పేజీలు 8 | వెల: రూ.1.00 | epaper.manasakshi.in


"2022 మే 6న వరంగల్ సభలో రాహుల్ గాంధీ రైతు డిక్లరేషన్ ప్రకటించారు. రూ.2 లక్షల రుణమాఫీకి హామీ ఇచ్చారు. 2023 సెప్టెంబరు 17న కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ ఆరు గ్యారంటీలతో పాటు రైతు రుణమాఫీ హామీ ఇచ్చారు."

# మాట ఇచ్చాం..
# మాఫీ చేశాం!



రూ.2 లక్షల రైతు రుణమాఫీతో తెలంగాణ ప్రభుత్వం దేశానికి, ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా, నమూనాగా నిలుస్తుంది. గతంలో జడ్పీటీసీ సభ్యుడిగా, ఎమ్మెల్సీగా, ఎమ్మెల్యేగా, ఎంపీగా పనిచేశా. 16 ఏళ్ల నా రాజకీయ జీవితంలో ఈ రోజు మరపురానిది.
**సీఎం రేవంత్‌రెడ్డి**

- సోనియా, రాహుల్ ఇచ్చిన హామీని నెరవేర్చాం
- ఆగస్టు 15లోగా రూ.2 లక్షల ప్రక్రియ పూర్తిచేస్తాం
- పాస్‌బుక్కే ప్రాతిపదిక
- నెలాఖరున వరంగల్‌లో రాహుల్ గాంధీకి కృతజ్ఞత సభ
- రైతు రుణమాఫీ ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్,మనసాక్షి:** "2022 మే 6న వరంగల్ సభలో రాహుల్ గాంధీ రైతు డిక్లరేషన్ ప్రకటించారు. రూ.2 లక్షల రుణమాఫీకి హామీ ఇచ్చారు. 2023 సెప్టెంబరు 17న కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ ఆరు గ్యారంటీలతో పాటు రైతు రుణమాఫీ హామీ ఇచ్చారు. కాంగ్రెస్ అగ్రనేతలు ఇచ్చిన హామీ ప్రకారం.. మంత్రివర్గ సహచరులు, అధికారుల సహకారంతో రుణమాఫీ హామీని నిలబెట్టుకున్నాం. కాంగ్రెస్ మాట ఇస్తే శిలాశాసనమని రుణమాఫీ అమలుతో మరోసారి రుజువైంది. తొలివిడతగా సున్నా నుంచి రూ.లక్ష వరకు ఉన్న రుణాలకు రూ.6,098 కోట్లు విడుదలచేశాం. రెండో విడతగా సున్నా నుంచి రూ.1.50 లక్షల వరకు ఉన్న రైతులకు, మూడో విడతగా సున్నా నుంచి రూ.2 లక్షల వరకు రుణాలను మాఫీ చేస్తాం. ఆగస్టు 15లోగా రూ.31 వేల కోట్లు రైతుల రుణఖాతాల్లో వేసి.. వారిని రుణ విముక్తులను చేస్తాం" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. రూ.2 లక్షల రుణమాఫీకి సంబంధించిన కార్యక్రమాన్ని రాష్ట్ర సచివాలయంలో గురువారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమానికి మిగతా 2లో


2లో

పెద్దవాగు ప్రాజెక్టుకు
## భారీ గండి

భారీ వర్షాలకు వరద పోటెత్తడంతో భద్రాద్రి-కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలో ఉన్న తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ల ఉమ్మడి ప్రాజెక్టు పెద్ద వాగుకు 250 మీటర్ల పొడవున గండిపడింది.

- దాదాపు 250 మీటర్ల పొడవున కొట్టుకుపోయిన ఆనకట్ట
- జలదిగ్బంధంలో తెలంగాణ, ఏపీ పరిధిలోని 14 గ్రామాలు
- రెండు వేల కుటుంబాలపై వరద ప్రభావం
- సెల్‌పోన్లు పనిచేయకపోవడంతో ఏం జరుగుతోందో తెలియని దుస్థితి
- వాగులో చిక్కుకున్న 28 మందిని హెలికాప్టర్‌తో రక్షించిన సిబ్బంది


2లో

## డిఎస్సీ వాయిదాపై హైకోర్టులో విచారణ

- కేసేసిన పదిమందిలో ఒక్కరు కూడా హాల్‌టిక్కెట్లు ఇవ్వరా
- ప్రశ్నించిన హైకోర్టు... ఆగస్ట్ 28కి వాయిదా


2లో

ఆ నిధులు రుణమాఫీకే..
## ఇతర అప్పులకు జమచేయొద్దు

రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసే నిధులను రుణమాఫీకే వినియోగించాలని.. ఇతర అప్పులకు ఎట్టి పరిస్థితుల్లోనూ జమ చేయొద్దని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సూచించారు.

## రైతన్నకు రుణ విముక్తి


2లో

- రూ.లక్ష లోపు రుణాల మాఫీకి రూ.6,098 కోట్లు విడుదల
- నల్గొండ జిల్లాకు రూ.454 కోట్లు
- 10,84,050 కుటుంబాలకు చెందిన 11,50,193 మంది కర్షకులకు లబ్ధి

పంట రుణాల మాఫీ పథకంలో తొలి విడతగా రూ.లక్షలోపు మాఫీకి రాష్ట్ర ప్రభుత్వం 11,50,19 3 మంది రైతుల ఖాతాలకు రూ.6,098. 93 కోట్లు విడుదల చేసింది.

## రాష్ట్రంలో విస్తారంగా కురుస్తున్న వర్షాలు

- అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశాలు
- సి.ఎస్ శాంతి కుమారి టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష

**హైదరాబాద్,మనసాక్షి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అశ్వరావుపేట పెద్దవాగుకు పెద్ద ఎత్తున వరద రావడం వల్ల గేట్లు ఎత్తడంతో దిగువ భాగంలోని గ్రామాల రైతులు వరద నీటిలో చిక్కుకున్న సంఘటనకై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్, ఎస్.పి, నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో నేడు సాయంత్రం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి సహాయ పునరావాస చర్యలను సమీక్షించారు. డీజిపి జితేందర్, విపత్తుల నిర్వహణ శాఖ డీజీ , నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జ లు కూడా పాల్గొన్న ఈ టెలీకాన్ఫరెన్స్ లో సి.ఎస్ మాట్లాడుతూ, ఎట్టిపరిస్థితుల్లోనూ ప్రాణనష్టం కలగవద్దని రాష్ట్ర ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. పెద్ద వాగు కు చెందిన మూడు గేట్లు ఎత్తడంతో సమీపంలోని నాలుగు గ్రామాలలోకి వరద నీరు ఒక్క సారిగా చేరడంతో వ్యవసాయ భూముల్లో నీటిలో చిక్కుకున్న 28 మందిని



రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖ బృందాలు వెంటనే రంగంలోకి దిగి రెండు హెలికాప్టర్ల సహాయంతో రక్షించి సురక్షింత ప్రాంతాలకు తరలిచామని జిల్లా కలెక్టర్ తెలిపారు. మరో 20 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించే ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. ఇప్పటికీ ఎన్డీఆర్ఎఫ్, రాష్ట్ర రెస్క్యూ బృందాలు సహాయ పునరావాస కార్యక్రమాలలో నిమగ్నమై ఉన్నాయని అన్నారు. గుమ్మడివెల్లి, కోయగూడెం, కొత్తూరు, గాజులపల్లి గ్రామాల ప్రజలను పునరావాస శిబిరాల్లోకి తరలించే ప్రక్రియ కొనసాగుతుందని కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ పేర్కొన్నారు. ప్రజల ప్రాణాలు అత్యంత ప్రధానమని, సహాయ పునరావాస కార్యక్రమాలకు సంబంధించి హైదరాబాద్ నుండి ఏవిధమైన సహాయ సహకారాలు కావాలన్న అందించేందుకు సిద్ధంగా ఉన్నామని సి.ఎస్ స్పష్టం చేశారు. పరిసర గ్రామాల్లోని చెరువులు, కుంటలు తెగకుండా ముందస్తు చర్యలను చేపట్టాలని జిల్లా యంత్రాంగానికి సి.ఎస్ సూచించారు. భారీ వర్షాలు, వరదల వల్ల సహాయ కార్యక్రమాల్లో పాల్గొనాలని పోలీసు యంత్రాంగాన్ని ఆదేశించామని డీజీపీ జితెందర్ తెలిపారు. భారీ వర్షాల వల్ల ఒక్కసారిగా 40 వేల క్యూసెక్కుల వరద రావడంతో గేట్లు ఎత్తాల్సివచ్చిందని, ప్రస్తుతం వరద తగ్గిందని నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా వివరించారు. సిఇ తో పాటు ఇతర సీనియర్ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుంటున్నారని అన్నారు.



సీఎం రేవంత్‌కు హరీష్ రావు
## కౌంటర్..

హైదరాబాద్,మనసాక్షి: తెలంగాణలో రైతుల రుణమాఫీ సందర్భంగా రాజకీయం మరోసారి వేడెక్కింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఆగస్టు 15వ తేదీలోపు రుణమాఫీ చేస్తే హరీష్ రావు తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని చెప్పిన నేపథ్యంలో ఆయన వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో చర్చ నడుస్తోంది.మరోవైపు.. సీఎం రేవంత్ కూడా రుణమాఫీ ముందుగానే చేశాం.. కానీ, సవాల్ మేరకు ఎవరూ రాజీనామా చేయాల్సిన పనిలేదని అన్నారు. దీంతో, ఈ ఎపిసోడ్ చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలో తాను ఏం మాట్లాడానో ఒక్కసారి చూడాలని మాజీ మంత్రి హరీష్ రావు.. కాంగ్రెస్ నేతలకు చూపించారు. తన రాజీనామా లేఖలో కూడా ఏం ఉందో చూడాలని కౌంటరిచ్చారు.

## అవినీతి గురించి జగన్ మాట్లాడటం వింతగా ఉంది



**అమరావతి,మనసాక్షి:** హింస, విధ్వంసం, అరాచకం, అన్యాయం, అవినీతి గురించి జగన్ మాట్లాడటం వింతగా ఉందని మంత్రి నారా లోకేశ్ విమర్శించారు. ఈ మేరకు ఆయన ఎక్స్(ట్విటర్) వేదికగా పోస్టు చేశారు. "రాష్ట్రంలో బాధితులనే నిందితులుగా చేసిన చీకటి రోజులు పోయి నెల దాటింది. కూటమి ప్రభుత్వం మిగిలిన ఆ అరాచకపు ఆనవాళ్లను కూడా కూకటివేళ్లతో పెకలించేస్తోంది. ప్రజా తీర్పుతో ఉనికి కోల్పోయిన జగన్ అసత్య ప్రచారాలతో అబద్ధపు పునాదులపై మళ్లీ నిలబడాలని చూస్తున్నారు. రాష్ట్రంలో ఎక్కడ ఏం జరిగినా హత్యా రాజకీయాలంటూ ప్రభుత్వానికి అంటగట్టే ప్రయత్నం చేస్తున్నారు.శవాలతో రాజకీయాలు చేసే మీ విష సంస్కృతికి ప్రజలు ఇచ్చిన తీర్పే మొన్నటి ఎన్నికల ఫలితాలు అని ఇంకా అర్థం చేసుకోకపోతే ఎలా? నేరాలు చేసి మళ్లీ వాటిని వేరే వారిపై నెట్టడం అనే మీ కపట నాటకాలకు కాలం చెల్లింది. ప్రజల రక్షణకు కట్టుబడి ఉన్నాం. ఏ ఘటననూ ఉపేక్షించం.. ఏ నిందితుడినీ వదిలేది లేదు. బెంగళూరు ప్యాలెస్‌లో కూర్చుని ఇక్కడ కుట్రలు అమలు చేయాలంటే కుదరదు. మీ హెచ్చరికలకు భయపడే ప్రభుత్వం కాదు. ప్రజలకు జవాబుదారీగా ఉండే ప్రజా ప్రభుత్వమిది" అని లోకేశ్ తెలిపారు.



# డిఎస్సీ వాయిదాపై హైకోర్టులో విచారణ



హైదరాబాద్: డీఎస్సీ వాయిదా వేయాలంటూ హైకోర్టులో కేసు వేసిన పదిమందిలో ఒక్కరు కూడా డిఎస్సీ విద్యార్థులు కాదని తేలింది. వారు హైకోర్టుకు హాల్ టిక్కెట్లు అందించకపోవడంపై హైకోర్టు విస్మయం వ్యక్తం చేసింది. డిఎస్సీ వాయిదాపై హైకోర్టు విచారణ జరిగింది. పదిమంది నిరుద్యోగులు పిటిషన్ దాఖలు చేశారు. నిరుద్యోగుల తరపున సీనియర్ అడ్వకేట్ రవిచందర్ వాదించారు. నోటిఫికేషన్‌కు.. పరీక్షకు మధ్య 4 నెలల సమయం మాత్రమే ఇచ్చారన్నారు. ఈ నాలుగు నెలల వ్యవధిలో పరీక్షను వాయిదా వేయాలని నిరుద్యోగులు అనేక ఆందోళనలు చేశారని రవిచందర్ తెలిపారు. గ్రూప్ 1 పరీక్షను కూడా ఇదే రీతిలో నిర్వహించి అభ్యర్థులను గందరగోళానికి గురి చేశారన్నారు. నిరుద్యోగులు ఈ నాలుగు నెలల వ్యవధిలో అనేక పరీక్షలు రాశారన్నారు. ఫిబ్రవరిలో డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చారని.. జూన్ 3న టెట్ పరీక్షలు నిర్వహించారన్నారు. ప్రభుత్వం తరపున అడిషనల్ అడ్వకేట్ జనరల్ రజనీకాంత్ రెడ్డి వాదనలు వినిపించారు. పదిమంది కోసం 2.45 లక్షల మంది నిరుద్యోగులను బలి చేయలేమని పేర్కొన్నారు. టెట్ పరీక్షకు డీఎస్సీకి దాదాపు నాలుగు నెలల సమయం ఉందన్నారు. పరీక్షల కోసం లక్షల మంది నిరుద్యోగులు ప్రిపేర్ అయ్యారన్నారు. పిటిషన్ వేసిన పదిమంది డిఎస్సీ ఎగ్జామ్కు అప్లై చేశారా? అనిహై కోర్ట్ ప్రశ్నించింది. గ్రూప్ 1 తో పాటు డివెవో పాటు డీఎస్సీ కి అప్లై చేశారని పిటిషనర్ల తరుపు

న్యాయవాది వెల్లడించారు. డీఎస్సీ హాల్ టికెట్లు సబ్మిట్ చేయకపోవడంపై హైకోర్టు అభ్యంతరం తెలిపింది. పదిమంది పిటిషన్ వేసి ఒకరు కూడా డీఎస్సీ హాల్ టికెట్ ను ఎందుకు సబ్‌మిట్ చేయలేదని ప్రశ్నించింది. తదుపరి విచారణ ఆగస్టు 28కి హైకోర్టు వాయిదా వేసింది. అయితే డీఎస్సీ పరీక్షలు నేటి నుంచి ప్రారంభం అయ్యాయి. ఆగస్ట్ 5కి ముగియనున్నాయి.

# మాట ఇచ్చాం.. మాఫీ చేశాం

హాజరైన ముఖ్యమంత్రికి వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆకుపచ్చ కండువా కప్పి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని 577 రైతు వేదికల్లో హాజరైన అన్నదాతలు, ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగించారు.

పదేళ్లలో దఫదఫాలుగా చేసింది రూ.21 వేల కోట్లే


"మిగులు రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణలో పదేళ్ల అధికారంలో ఉన్న కేసీఆర్ రుణమాఫీ విషయంలో రెండుసార్లు మాటతప్పారు. రూ.లక్ష రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చి తొలిసారి అధికారంలోకి వచ్చిన ఆయన.. మొత్తం రూ.16 వేల కోట్ల రుణమాఫీ చేస్తామని చెప్పారు. అయిదేళ్లలో దఫదఫాలుగా రూ.12 వేల కోట్లు మాత్రమే మాఫీ చేశారు. ప్రతి రైతుకు రూ.లక్ష రుణమాఫీ చేస్తామని చెప్పి రెండోసారి అధికారంలోకి వచ్చిన కేసీఆర్.. రూ.12 వేల కోట్లలో దఫాదఫాలుగా కేవలం రూ.9 వేల కోట్లు మాత్రమే మాఫీ చేశారు. మొత్తంగా పదేళ్లలో రూ.21 వేల కోట్లకు మించి మాఫీ చేయలేదు. గత ప్రభుత్వం ఒకేసారి రుణమాఫీ చేయకపోవడంతో వడ్డీలు మిగిలిపోయి.. రైతుల అప్పులు తీరలేదు. అన్నదాతలు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఉన్నా.. ప్రజలకిచ్చిన మాటను కేసీఆర్ నెరవేర్చలేదు. మేము ఇచ్చిన మాట ప్రకారం.. ఒకే దఫా రూ.2 లక్షల మేర రుణాలను మాఫీ చేస్తున్నాం. మా ప్రభుత్వం డిసెంబరు ఏడో తేదీనే ప్రమాణస్వీకారం చేసినా, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభించిన డిసెంబరు 9వ తేదీని పరిగణనలోకి తీసుకొని రుణమాఫీ చేస్తున్నాం. డిసెంబరు 9న మరో పండగ ఉంది. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ పుట్టినరోజు అది. అందుకే 2018 డిసెంబరు 12 నుంచి 2023 డిసెంబరు 9 వరకు తీసుకున్న రుణాలను మాఫీ చేస్తున్నాం.

వారి మాటలను నమ్మొద్దు

రుణమాఫీకి రేషన్‌కార్డును ప్రామాణికంగా తీసుకుంటారన్న అపోహను కొందరు సృష్టిస్తున్నారు. రేషన్‌కార్డు కేవలం కుటుంబాన్ని గుర్తించడానికి మాత్రమే. రుణమాఫీకి రేషన్‌కార్డు ప్రాతిపదిక కాదు. పాస్‌బుక్కు ప్రాతిపదికనే అమలవుతుంది. భూమి ఉండి, ఆ భూమికి పాస్‌బుక్ ఉండి, దానిపై రుణం తీసుకుంటే.. మాఫీ చేస్తాం. ఈ విషయంలో కొందరు తప్పుదోవ పట్టించేలా చెప్పే మాటలను నమ్మొద్దు. దీనిపై రైతులకు అధికారులు అవగాహన కల్పించాలి. చదువుకోని, సాంకేతిక నైపుణ్యం లేని రైతులెవరికైనా సమస్యలు తలెత్తితే.. బ్యాంకు అధికారులను సంప్రదించాలి. రుణమాఫీకి సహకరిస్తున్న బ్యాంకు అధికారులకు కృతజ్ఞతలు. రైతు ఖాతాల్లోకి మాఫీ సొమ్ము చేరేలా వ్యవసాయ శాఖ అధికారులు చూడాలి.

సవాల్ విసిరినవారు గుర్తుపెట్టుకోవాలి

తెలంగాణ ఏర్పడినప్పుడు ఏడాదికి రూ.6,500 కోట్ల వడ్డీలు కట్టాల్సిన పరిస్థితి ఉండేది. గత ప్రభుత్వం చేసిన రూ.ఏడు లక్షల కోట్ల అప్పులతో ఇప్పుడు నెలకే రూ.7 వేల కోట్ల చొప్పున వడ్డీలు చెల్లించాల్సి వస్తోంది. ఆర్థిక ఇబ్బందులున్నా ఏడు నెలల కాలంలోనే రూ.29 వేల కోట్ల విలువైన సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం. ఇప్పుడు రుణమాఫీ చేశాం. రుణమాఫీ చేయలేమంటూ



మాకు సవాల్ విసిరినవారిని రాజీనామా చేయాలంటూ మేము అడగం. కానీ, గాంధీ కుటుంబం మాట ఇస్తే తప్పదనే విషయాన్ని.. సవాళ్లు విసిరినవారు గుర్తుపెట్టుకోవాలి" అని రేవంత్‌రెడ్డి అన్నారు. సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజు: భట్టి

కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క మాట్లాడుతూ.. "భారతదేశ చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజు ఇది. ఏ రాష్ట్రంలోనూ ఒకేసారి రూ.2 లక్షల రుణమాఫీ చేసిన చరిత్ర ఇప్పటివరకూ లేదు. పదేళ్ల కిందట ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను రూ.7 లక్షల కోట్ల అప్పుల రాష్ట్రంగా మార్చి.. మాకు అప్పజెప్పారు. రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని ఎన్నికల సమయంలో మాట ఇచ్చాం. దాని ప్రకారం ఒకే విడతలో రూ.31 వేల కోట్లు మాఫీ చేస్తున్నాం. 40 లక్షల రైతుల ఖాతాల తరపున రాష్ట్ర ప్రభుత్వమే రుణాలు చెల్లిస్తోంది" అని తెలిపారు. వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. "రైతు లోకానికి ఇది ఒక పెద్ద పండగ. క్లిష్ట పరిస్థితుల్లోనూ ఇచ్చిన మాటకు కట్టుబడి రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి భరోసా ఇచ్చారు. అందుకు తగ్గట్టుగానే ఈరోజు దేశానికి తెలంగాణ మోడల్‌గా ఉండేలా కాంగ్రెస్ ప్రభుత్వం అద్భుతం సృష్టిస్తోంది. ఇందుకు రాష్ట్ర రైతాంగం తరఫున ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు" అని అన్నారు. ఈ కార్యక్రమంలో శాసన సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్, శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

11 మందికి రుణమాఫీ చెక్కుల అందజేత

రూ.లక్ష రుణమాఫీ అయిన 11 మంది రైతులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సచివాలయంలో చెక్కులు అందజేశారు. రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలానికి చెందిన మలిపెద్ది చెన్నమ్మ(తొమ్మిదిరేకుల గ్రామం), జర్పుల శంకర్(చౌలపల్లి), కందుకూరు మండలానికి చెందిన చింతకింది భిక్షపతి(లేమూరు), బండి జగదాంబ(గూడూరు), ఎర్ర అండాలు(ముచ్చెర్ల), క్యాతరమోని మల్లయ్య(పెద్ద ఎల్కచర్ల–జిల్లెడ్ చౌదరిగూడ మండలం), గొడుగు చెన్నయ్య(అగిర్యాల–కొందుర్గ్ మండలం), మారమోని యాదమ్మ(తుమ్మలూరు–మహేశ్వరం మండలం), అరకోటం శారద(ముక్తమదారం–కడ్తాల్ మండలం), విట్యాల అండాలు(కృష్ణనగర్–ఫరూఖ్‌నగర్ మండలం), మల్లిగారి మాణిక్యరెడ్డి(గోపులారం–శంకర్‌పల్లి మండలం) సీఎం చేతులమీదుగా చెక్కులు అందుకున్నారు.

నెలాఖరుకు వరంగల్‌లో భారీ బహిరంగసభ

రైతు రుణమాఫీ హామీ ఇచ్చి నిలుపుకొన్న నేపథ్యంలో సోనియా, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేలకు ధన్యవాదాలు తెలుపుదామా? అని రైతువేదికల్లో ఉన్న అన్నదాతలను ముఖ్యమంత్రి అడిగారు.

అందుకు సమ్మతిస్తూ అంతా చప్పట్లు కొట్టడంతో.. సోనియా, రాహుల్, మల్లికార్జున ఖర్గేలకు కృతజ్ఞత తెలుపుతూ తీర్మానాన్ని ఆమోదించారు. ఏ వరంగల్ ఆర్ట్స్ కళాశాల మైదానంలో రుణమాఫీ హామీ ఇచ్చామో.. అక్కడే ఈ నెలాఖరులో కృతజ్ఞత సభ పెడతామని, దానికి రాహుల్ గాంధీని ఆహ్వానించి రాష్ట్ర రైతుల తరఫున ఆయనకు కృతజ్ఞతలు చెబుతామని రేవంత్‌రెడ్డి చెప్పారు. త్వరలోనే మంత్రివర్గ సహచరులతో కలిసి దిల్లీ వెళ్లి.. ఆయనను వరంగల్ కృతజ్ఞత సభకు ఆహ్వానిస్తామని ఆయన చెప్పారు.



# పెద్దవాగు ప్రాజెక్టుకు భారీ గండి

అశ్వారావుపేట: భారీ వర్షాలకు వరద పోటెత్తడంతో భద్రాద్రి–కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలో ఉన్న తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ల ఉమ్మడి ప్రాజెక్టు పెద్ద వాగుకు 250 మీటర్ల పొడవున గండిపడింది. ప్రాజెక్టు గరిష్ఠ నీటిమట్టం 18.6 అడుగులు దాటడం, మూడు క్రస్ట్‌గేట్లలో ఒకటి పనిచేయకపోవడంతో గురువారం రాత్రి 7.45 గంటల సమయంలో కట్ట తెగింది. దిగువన అశ్వారావుపేట మండలం గుమ్మడవల్లి, కోయరంగాపురం, కొత్తూరు, రమణక్కపేట గ్రామాలకు పాక్షికంగా నష్టం జరగ్గా... ఏపీలోని ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలం కమ్మరిగూడెం, ఒంటిబండ, కోయమాదారం, కొత్తపూచిరాల, పాతపూచిరాల, అల్లూరినగర్, సొందిగొల్లగూడెం, వసంతవాడ, గుళ్లవాయి, వేలేరుపాడు గ్రామాలకు భారీగా నష్టం సంభవించింది. కొన్ని గ్రామాల్లో పలు ఇళ్లు వరదలో కొట్టుకుపోయాయి. సహాయక చర్యలు చేపట్టేందుకు వరద ప్రభావిత ప్రాంతాలకు అధికారులు చేరుకునే పరిస్థితి లేకుండా పోయింది. వారంతా వేలేరుపాడులోనే ఉండిపోయారు. దాదాపు 2000 కుటుంబాలు ఎవరి దారిన వారు సురక్షిత ప్రాంతాలకు చేరుకుంటున్నట్లు సమాచారం. గురువారం ఉదయం నుంచి విద్యుత్తు సరఫరా కూడా లేకపోవడంతో సెల్‌ఫోన్లు పనిచేయడం లేదు. దీంతో ఆ గ్రామాల్లో ఏం జరుగుతుందో ఎవరికీ తెలియని పరిస్థితి. పెద్దవాగుకు గండిపడిన నేపథ్యంలో ప్రాణనష్టం కలగకుండా చర్యలు చేపట్టాలని తెలంగాణ సీఎస్ శాంతికుమారి ఆదేశించారు. విషయం తెలుసుకుని జిల్లా కలెక్టర్ జితేష్, నీటిపారుదలశాఖ ఉన్నతాధికారులతో సీఎస్ సమీక్ష నిర్వహించారు. గండి పూడ్చేందుకు రూ.20 కోట్ల వరకు ఖర్చవుతుందని జలవనరులశాఖ డీఈ కృష్ణ తెలిపారు. ఘటనాస్థలిని సీఈ శ్రీనివాసరెడ్డి, ఈఈ సురేష్ సందర్శించారు.

# రైతన్నకు రుణ విముక్తి

హైదరాబాద్: పంట రుణాల మాఫీ పథకంలో తొలి విడతగా రూ.లక్షలోపు మాఫీకి రాష్ట్ర ప్రభుత్వం 11,50,193 మంది రైతుల ఖాతాలకు రూ.6,098.93 కోట్లు విడుదల చేసింది. తొలి విడతలో 10,84,050 కుటుంబాలకు లబ్ధి చేకూరినట్లు వెల్లడించింది. నల్గొండ జిల్లాలో అత్యధికంగా రూ.454.49 కోట్లు మాఫీ అయ్యాయి. జిల్లాలోని 78,463 కుటుంబాలకు చెందిన 83,124 మంది రైతులకు రూ.లక్షలోపు రుణం మాఫీ అయింది. మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో అతి తక్కువగా 2,667 కుటుంబాలకు చెందిన 2,781 మంది రైతులకు రూ.12.53 కోట్లు మాఫీ అయింది. నియోజకవర్గాల వారీగా చూస్తే అందోలులో అత్యధికంగా 19,186 కుటుంబాలకు చెందిన 20,216 మంది రైతులకు రూ.107.83 కోట్లు జమ అయ్యాయి. మల్కాజిగిరి నియోజకవర్గంలో ఒకే ఒక్క రైతుకు రూ.50,370 మాఫీ అయ్యాయి. కుత్బుల్లాపూర్‌లో 44 మందికి రూ.17 లక్షలు, వరంగల్ తూర్పులో 102 మందికి రూ.38 లక్షలు, నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో 112 మందికి రూ.42 లక్షలు మాఫీ అయ్యాయి. రాష్ట్రంలోని 32 బ్యాంకులకు చెందిన 4,276 శాఖలు, 9 డీసీసీబీలు, 61 సీడెడ్ సొసైటీల పరిధిలో రుణమాఫీ వర్తింపజేశారు.

**జిల్లాలు, నియోజకవర్గాల వారీగా..**

జిల్లాలు, నియోజకవర్గాల వారీగా రైతు కుటుంబాల లబ్ధిదారులు, నిధులు జమ అయిన మొత్తాల జాబితాను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. రుణమాఫీలో నల్గొండ, సిద్దిపేట, సూర్యాపేట, సంగారెడ్డి, నాగర్‌కర్నూల్, ఖమ్మం, వికారాబాద్, రంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నిజామాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాలు మొదటి 12 స్థానాల్లో నిలిచాయి. నియోజకవర్గాల వారీగా చూస్తే అందోలు, హుస్నాబాద్, కల్వకుర్తి, దుబ్బాక, కొడంగల్, మునుగోడు, దేవరకొండ, తుంగతుర్తి, నారాయణఖేడ్, ధర్మపురి మొదటి 10 స్థానాల్లో ఉన్నాయి.

# సిఎం రేవంత్‌తో మిథాలి మధుస్మిత భేటీ

## ఇషా సింగ్‌కు సిఎం రేవంత్ అభినందనలు



హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆదాయ పన్ను శాఖ ప్రిన్స్‌పల్ చీఫ్ కమిషనర్ మిథాలి మధుస్మిత కలిసారు. ఈ సందర్భంగా వారి మధ్య జిఎస్టీ వసూళ్లు తదితర అంశాలు ప్రస్తావనకు వచ్చినట్లు తెలిసింది. అలాగే రాష్ట్రం ఆర్థిక పరిస్థితులపైనా చర్చించారని సమాచారం. ఇకపోతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఇండియన్ అమెచ్యూర్ షూటర్ ఇషా సింగ్ కలిశారు. ప్యారిస్ లో జరగబోయే ఒలింపిక్స్‌లో 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో భారత దేశం తరపున ఇషా సింగ్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ సందర్భంగా మాఎను సిఎం అభినందించారు.

# తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు


హైదరాబాద్: రానున్న నాలుగు రోజులపాటు తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ వెల్లడించింది. దక్షిణ, పరిసర ఉత్తర బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం.. దాని అనుబంధ ఆవర్తనం మధ్య ట్రోపోస్ఫియర్ వరకు విస్తరించి ఎత్తుకు వెళ్లేకొద్ది నైరుతి దిశ వైపు వంగి ఉంది. రుతుపవన ద్రోణి ఈ రోజు కోట, గుణ, కళింగపట్నం మీదుగా వెళ్తూ మధ్య బంగాళాఖాతం వరకు సగటు సముద్ర మట్టానికి 1.5కి.మీ ఎత్తులో కొనసాగుతోంది. గాలి విచ్ఛిన్నతి ఈ రోజు 20 డిగ్రీల ఉత్తర అక్షాంశం గుండా సగటు సముద్ర మట్టానికి 3.1కి.మీ నుంచి 5.8కి.మీ ఎత్తు మధ్యలో కొనసాగుతూ ఎత్తుకు వెళ్లే కొద్దీ దక్షిణం వైపు వంగి ఉంది. ఈ ప్రభావంతో రాష్ట్రంలో నాలుగురోజులపాటు వర్షాలు కురిసే అవకాశముంది. గురువారం, శుక్రవారం రాష్ట్రంలో అతి నుంచి అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ తెలిపింది. గురువారం భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో అతి నుంచి అత్యంత భారీ వర్షాలు పడే అవకాశముంది. దీంతో ఆ రెండు జిల్లాలకు అధికారులు రెడ్ అలర్ట్ హెచ్చరికలు జారీ చేశారు. కుమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, నల్గొండ, జనగాం, సిద్దిపేట, యాద్రాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, నారాయణపేట జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముండటంతో ఆయా జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ అయ్యాయి. శుక్రవారం ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో అతి నుంచి అత్యంత భారీ వర్షాలు పడనున్నట్లు వాతావరణశాఖ తెలిపింది. దీంతో ఈ నాలుగు జిల్లాలకు రెడ్ అలర్ట్ ప్రకటించింది.

# ఆ నిధులు రుణమాఫీకే.. ఇతర అప్పులకు జమచేయొద్దు: డిప్యూటీ సీఎం భట్టి



హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసే నిధులను రుణమాఫీకే వినియోగించాలని.. ఇతర అప్పులకు ఎట్టి పరిస్థితుల్లోనూ జమ చేయొద్దని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సూచించారు. ఈ విషయంలో రైతులను ఇబ్బంది పెట్టొద్దన్నారు. వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ప్రజాభవన్‌లో బ్యాంకర్లతో ఆయన సమావేశం నిర్వహించారు. రైతు రుణమాఫీ దేశంలోనే చరిత్రాత్మక నిర్ణయమని చెప్పారు. రూ.2లక్షల రుణమాఫీ పథకం ద్వారా ఒకేసారి రూ.31వేల కోట్లు ఏ రాష్ట్రంలోనూ మాఫీ చేయలేదన్నారు. ఆగస్టు నెల దాటకముందే రుణమాఫీ కింద రూ.31వేల కోట్ల నిధులను విడుదల చేస్తాం. గురువారం సాయంత్రం 4 గంటలకు 11 లక్షలకు పైగా రైతులకు రూ.6వేల కోట్లు విడుదల చేస్తున్నాం. ఈ నెలలలోనే రెండో దఫా రూ.లక్షన్నర వరకు బకాయి ఉన్న రైతులకు, ఆ తర్వాత రూ.2లక్షల వరకు రుణాలకు నిధులు విడుదల చేస్తాం. రూ.2 లక్షలకు పైబడి రుణం ఉన్న రైతులతో బ్యాంకర్లు మాట్లాడి మిగిలిన మొత్తాన్ని రికవరీ చేసుకోవాలి. ప్రభుత్వం మంజూరు చేసే రూ.2లక్షలు కలిపి మొత్తంగా ఏ రైతూ రుణ బకాయి ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

# నర్సాపురం ఎంపీడీఓ అదృశ్యంపై సిఎం చంద్రబాబు ఆరా



**అమరావతి:** నర్సాపురం ఎంపీడీఓ వెంకటరమణారావు కుటుంబసభ్యులతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడారు. 4 రోజుల నుంచి ఆచూకీ కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. కుటుంబ సభ్యులకు సీఎం ఫోన్ చేసి ధైర్యం చెప్పారు. రమణారావు చివరిగా ఇంటి నుంచి వెళ్లేటప్పుడు ఏం చెప్పారు..? ఆయన ఒత్తిడికి గురవ్వడానికి గల కారణాలు ఏంటి..? అని సీఎం అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో పలు విషయాలను సీఎంకు.. ఆయన కుటుంబ సభ్యులు నిశితంగా వివరించారు. కొద్ది రోజులుగా వెంకటరమణారావు తీవ్ర ఒత్తిడితో ఉన్నారని ఎంపీడీఓ సతీమణి సునీత తెలిపారు. ఉద్యోగ సంబంధిత విషయాల్లో ఇబ్బంది పడ్డారన్నారు. ఆమెతో పాటు, కుమారుడు సాయిరాంతో ఫోన్‌లో చంద్రబాబు మాట్లాడారు. గతంలో ఎప్పుడైనా ఏవైనా అంశాలు మీ దృష్టికి తెచ్చారా అని సీఎం అడిగారు. ఈ ఘటనపై పూర్తి దర్యాప్తు చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. నిజాయితీ పరుడు, సమర్థుడైన అధికారి ఆచూకీ లేకుండా పోవడంపై ముఖ్యమంత్రి విచారం వ్యక్తం చేశారు. వెంకట రమణారావు కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

కటుంబ సబ్యులకు ఫోన్ చేసి భరోసా

ఘటనపై దర్యాప్తు చేస్తామని వెల్లడి

దర్యాప్తు చేసి వివరాలు వెల్లడించాలని కలెక్టర్‌కు ఆదేశం



ఈ ఘటనపై పూర్తి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. బాధిత కుటుంబం వద్ద ఉన్న పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ నాగరాణితో కూడా మాట్లాడి పలు సూచనలు చేశారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరపాలని ఎప్పటికప్పుడు సీఎం కార్యాలయానికి సమాచారం ఇవ్వాలని కలెక్టర్‌కు సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 15న రాత్రి మచిలీపట్నం రైల్వేస్టేషన్ వద్ద ద్విచక్రవాహనాన్ని ఎంపీడీవో వెంకటరమణా రావు పెట్టారు. ఆ తర్వాత టికెట్ తీసుకుని రైలు ఎక్కేశారు. దీనికి సంబంధించిన సీసీ టీవీ ఫుటేజ్‌ను పోలీసులు సంపాదించారు. ఇక ఆయన విజయవాడలో రైలు దిగారు. ఆయన ఫోన్ సిగ్నల్స్ మాత్రం ముత్యాలంపాడు వద్ద ఆగిపోయాయి. ఈ ముత్యాలంపాడుకు సమీపంలోనే ఏలూరు కాలువ ఉండడంతో దానిలో దూకి ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నెల 16వ తేదీ వెంకటరమణారావు పుట్టినరోజు కావడంతో అదే రోజున 'ఈ రోజు నా పుట్టిన రోజు. నేను చనిపోయే రోజు కూడా' అదే అంటూ కుటుంబ సభ్యులకు మెసేజ్ పెట్టారు. తనను తాను మాజీ విప్ ప్రసాదరాజు ఇబ్బంది పెడుతున్నారని.. కాబట్టి తాను ఆత్మహత్య చేసుకుంటున్నట్టుగా కుటుంబసభ్యులకు ఎంపీడీవో వాట్సాప్‌లో నోట్ పంపారు. బోటింగ్ కాంట్రాక్టర్‌ను రూ.55లక్షలు ఫెర్రీ లీజు బకాయిలు చెల్లించాలని అడిగితే బెదిరిస్తున్నారని లేఖలో పేర్కొన్నారు. గత చీఫ్ విప్ ప్రసాదరాజు అండదండలతోనే వారు డబ్బులు చెల్లించలేదని, గత మూడున్నర నెలల నుంచి నిందితులు తీవ్రంగా ఇబ్బందులు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఏ తప్పూ చేయకపోయినా మానసిక క్షోభ అనుభవిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. బకాయిలు రికవరీ చేయకపోవడం వల్ల తనను బాధ్యుడిని చేసే అవకాశం ఉందని, తనకు

ఉద్యోగమే జీవనాధారం అంటూ బాధను వెల్లగక్కారు. నిందితులు బకాయి డబ్బు చెల్లించేలా చూసి న్యాయం చేయాలంటూ ఆయన లేఖలో కోరారు. నరసాపురం ఎంపీడీఓ వెంకట రమణా రావు అదృశ్యం కేసులో మిస్టరీ కొనసాగుతోంది. అదృశ్యమయ్యి నాలుగురోజులు అవుతున్నా ఆచూకీ దొరకడం లేదు. విజయవాడ మధురానగర్ వద్ద కాల్వలోకి దూకి ఉంటాడనే అనుమానంతో గాలింపు కొనసాగుతోంది. వెంకట రమణారావుకు తరచుగా తెలియని వ్యక్తి నుంచి ఫోన్ కాల్స్ వచ్చినట్టుగా తెలుస్తోంది. ఆ సమయంలో తీవ్ర ఆందోళనకు గురయ్యేవారని కుటుంబ సభ్యులు చెబుతున్నారు.

# గోపన్ పల్లి ఫ్లై ఓవర్ ను పరిశీలించిన ఎమ్మెల్యే గాంధీ

**శేరిలింగంపల్లి (జులై 18)మన సాక్షి**



గచ్చిబౌలి డివిజన్ పరిదిలోని గోపన్ పల్లి తండా చౌరస్తా వద్ద రూ. 28 కోట్ల 50 లక్షల రూపాయల అంచనావ్యయంతో నిర్మించిన ఫ్లై ఓవర్ నిర్మాణం పనులను డీసీ రజినీకాంత్ రెడ్డి, కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ,ఆర్ అండ్ బి , అధికారులు జీహెచ్ఎంసి అధికారులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ హెచ్ సి యు బస్ స్టాండ్ నుండి ఔటర్ రింగ్ రోడ్డు వరకు వయా వట్టినాగుల పల్లి మీదుగా నిర్మిస్తున్న రేడియల్ రోడ్డు నిర్మాణం భాగంగా ప్రజల సౌకర్యార్థం, ట్రాఫిక్ రహిత సమాజం కోసం గోపన్ పల్లి తండా వద్ద ఫ్లై ఓవర్ ను నిర్మించడం జరిగినది అని శనివారం రోజున సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించుకోవడం జరుగుతుంది అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. ఫ్లై ఓవర్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే గాంధీ పిలుపునిచ్చారు.గోపన్ పల్లి తండా చౌరస్తా వద్ద %% ఆకారం లో ఫ్లై ఓవర్ ను నిర్మించడం జరిగినది అని ,గౌలిదొడ్డి నుండి వన్ వే ట్రాఫిక్ తరహాలో గౌలి దొడ్డి నుండి నల్లగండ్ల వైపు 430 మీటర్లు పొడవు గౌలిదొడ్డి నుండి తెల్లాపూర్ వైపు550 మీటర్ల పొడవు గల మొత్తం 16 %అశీం% స్పాన్స్ తో ఫ్లై ఓవర్ నిర్మాణం చేపట్టడం జరిగినది అని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు.ఫ్లై ఓవర్ ప్రారంభోత్సవం సందర్భంగా తీసుకోవాల్సిన చర్యలు, పాటించాల్సిన జాగ్రత్తల పై ఎమ్మెల్యే గాంధీ అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఎటువంటి లోటు లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి అధికారులు డీఈ సీతారామయ్య , ఏఈ అజయ్ కుమార్ , జీహెచ్ఎంసీ అధికారులు ఈఈ శ్రీనివాస్, డీఈ స్ట్రీట్ లైట్స్ మల్లికార్జున్,ఏఏంఒహెచ్ నగేష్ నాయక్, ఎస్ఆర్ పి భరత్, గ్రంథాలయ డైరెక్టర్ గణేష్ ముదిరాజ్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, మంత్రిప్రగడ సత్యనారాయణ ,రాజు నాయక్, అనిల్ ,మల్లేష్ , వినోద్ , నగేష్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ కుటుంబ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే పాలాభిషేకం



**దేవరకొండ,జులై 18,మన సాక్షి:**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతు రుణమాఫీ డబ్బులు నేరుగా రైతుల ఖాతాలో జమ చేసిన సందర్భంగా దేవరకొండ మండలంలోని కొండభిమాన పల్లి గ్రామ రైతు వేదిక వద్ద తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ కుటుంబ శ్రేణులతో కలిసి దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో నియోజక వర్గ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,మహిళలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గృహజ్యోతి,మహాలక్ష్మి మంజూరుకు దరఖాస్తు చేసుకోవాలి

- తహసీల్దార్ శ్రీనివాసశర్మ

**వేములపల్లి,జులై 18,మన సాక్షి:**



మండలంలో 28-12-2023 నుండి 06-01- 2024 వరకు నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో గృహజ్యోతి పథకము ఉచిత విద్యుత్తు 200 యూనిట్ల కొరకు , మహాలక్ష్మి పథకము గ్యాస్ సబ్సిడి కొరకు దరఖాస్తు చేసుకొని అర్హత కలిగి ఉండి మంజూరి కాని లబ్ధిదారులు దిగువ తెలిపిన జిరాక్స్ పేపర్లు తీసుకొని మండల ప్రజా పరిషత్తు కార్యాలయములో నిర్వహిస్తున్న ప్రజాపాలన సేవ కేంద్రములో మంజూరి కొరకు దరఖాస్తు చేసుకొని ఎడిట్ చేయించుకోవాలని మండల తహసిల్దార్ శ్రీనివాస శర్మ తెలిపారు.గృహజ్యోతి 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు మంజూరి కోసం ప్రజా పాలన దరఖాస్తు రసీదు, రేషన్ కార్డుకు అనుసంధానం చేసిన ఆధార్ కార్డు ,రేషన్ కార్డు చివరి నెల కరెంట్ బిల్లు జిరాక్స్ లను తీసుకొని రావాలన్నారు.మహాలక్ష్మి పథకం గ్యాస్ రూ.500 సబ్సిడీ మంజూరి కొరకు ప్రజా పాలన దరఖాస్తు రసీదు ,రేషన్ కార్డుకు అనుసంధానం చేసిన ఆధార్ కార్డు ,రేషన్ కార్డు , ఎల్ పీజీ గ్యాస్ కనెక్షన్ ఐడి నెంబర్ ఉన్న గ్యాస్ పాసు పుస్తకము జిరాక్స్ లను తీసుకొని రావాలని ఆయన సూచించారు.పైన తెలిపిన వివరములతో పాటు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు తమ మొబైల్ ఫోను ను వెంట తీసుకురావాలన్నారు .ఆ మొబైల్ కు ఓటిపి వస్తుందని ఓటిపి నంబర్ తో ప్రజాపాలన పోర్టల్ లో దరఖాస్తు చేసుకున్న పథకం మంజూరీ కొరకు వివరములు సవరణ చేసి అప్లోడ్ చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

# ఓయూలో సంబరాలు

**నాచారం,జులై18,మన సాక్షి**



రైతు రుణమాఫీ పథకం అమలు చేసినందుకు ఓయూలో సంబరాలు చేశారు. ఓయూ జేఏసీ చైర్మన్ బాలకృష్ణ నేత ఆధ్వర్యంలో ఆర్ట్స్ కళాశాల ఎదుట మిఠాయిలు పంచుతూ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాలకృష్ణ నేత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ చరిత్రలో సువర్ణాక్షాలతో లిఖించాల్సిన రోజు అని అన్నారు. వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో రాహుల్ ఘంది ఇచ్చిన హామీలో భాగంగా రైతు రుణమాఫీ పథకం అమలు చేస్తూ ఒక లక్ష రూపాయల రుణమాఫీనీ ఏక కాలంలో లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. మిగిలిన రుణమాఫీని ఆగస్టు 15 లోపు ఇచ్చిన హామీనీ అమలు చేయాలని సిఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రిమండలిలో ఆమోదం తెలుపుతూ విధివిధానాలు ఖరారు చేయడం లక్షల మంది రైతుల కళ్ళలో ఆనందం కలిగించే విషయం అన్నారు. గత ప్రభుత్వ పాలనలో రైతు రుణమాఫీ చెయ్యక అప్పుల ఉభిలో కురుకపోయి ఎంతో మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని అన్నారు. మళ్ళీ ఆ చీకటి రోజులు రాకుండా ప్రజా ప్రభుత్వంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నెరవేర్చుడం కోసం ఏక కాలంలో రైతు రుణమాఫీ పథకం అమలు చేయడం చారిత్రక నిర్ణయం అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి రాంబాబు నాయుడు, రాపోలు వాసు, సాయిప్రకాష్, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి తిరుపతి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కొత్తపల్లి తిరుపతి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేసిన సందర్భంగా కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. అంతేకాకుండా రాహుల్ గాందీ, సోనియాగాంధీ, రేవంత్ రెడ్డి మరియు మల్లు భట్టి విక్రమార్క ఫొటోలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కొత్తపల్లి తిరుపతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని రైతులకు దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం రైతుల రుణమాఫీ ఈ రోజు మొదలుపెట్టింది అని అన్నారు. ఈ సందర్భంగా పులిగంటి వేణుగోపాల్ కాంగ్రెస్ యువజన నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అంతటా నేడు రైతులలో ఒక పండగ వాతావరణం నెలకొందన్నారు . కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు మరియు పేద ప్రజల పక్షమే అని వారి సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందని అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, ప్రవీణ్, యుగంధర్, భాస్కర్, రాజేందర్, కుమార్, జోషి, అజయ్, శ్రీనివాస్, ప్రశాంత్, రాము, మహేష్, సంతోష్, వేణు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# మర్కూక్ లో రైతు రుణమాఫీ సంబరాలు



**గజ్వేల్,మర్కూక్,జూలై18,మనసాక్షి**

ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలంలో రుణమాఫీ చేయడం కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరూపించి చూపించారని మర్కూక్ మండల పార్టీ అధ్యక్షులు కనకయ్య గౌడ్,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మల్లేశం గౌడ్ అన్నారు.మర్కూక్ మండల కేంద్రంలో రైతు వేదిక వద్ద ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ఏకకాలంలో పంట రుణమాఫీ చేస్తున్న తరుణంలో రైతులు సంతోషం వ్యక్తం చేశారు.అనంతరం మండల కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ తొలిరోజే 11.50 లక్షల కుటుంబాలకు రుణమాఫీ చేయడం సంతోషకరంగా ఉందని అన్నారు.దశబ్ద కాలం నుండి రైతు రుణమాఫీ జరగక రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులను చూసినా కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో మర్కూక్ మండలంలో 1543 మంది రైతులకు మొదటి దశలో లక్ష రూపాయల రుణమాఫీ చేయడం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త,రాష్ట్ర ప్రజలు గర్వించదగ్గ విషయమని అన్నారు.రానున్న 15 రోజుల్లో మిగతా రైతుల రెండు లక్షల రుణమాఫీ కూడా ఏకకాలంలో చేయడం జరుగుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం సంతోషకరంగా ఉందని అన్నారు.అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల,కార్యకర్తల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ర్యాకం యాదగిరి,కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్,నాయకులు సుగుణాకర్ రెడ్డి,క్రాంతి కుమార్, నర్సింలు,జితేందర్ రెడ్డి,నాగేందర్ రెడ్డి,సుధాకర్ గౌడ్,తిరుపతి రెడ్డి,నరాం రెడ్డి,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం చెప్పిన మాట కు కట్టుబడి ఉంది

**నేలకొండపల్లి, జూలై 18 మన సాక్షి:**




రైతుల రుణమాఫీ విషయంలో ప్రభుత్వం చెప్పిన మాట కు కట్టుబడి ఉందని పాలేరు డివిజన్ కాంగ్రెస్ నాయకులు భూక్యా సీత్యా నాయక్ అన్నారు. మండలం లోని మంగాపురంతండా లో రైతు రుణమాఫీ సంబురాలు నిర్వహించారు. సీఎం, జిల్లా మంత్రుల చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...తెలంగాణ ప్రభుత్వం రైతు రుణమాఫీ ప్రకటించిన సందర్భంగా రైతుల ముఖంలో సంతోషాలు కనిపిస్తున్నాయని అన్నారు. ఇకనైనా ప్రతిపక్షాలు విమర్శలు ' చేయటం మానుకోవాలని అన్నారు. రైతాంగం అంతా ప్రభుత్వం కు రుణపడి ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు 'భూక్యా సీతా నాయక్. సోము, చిన్నా నాయక్, బాణోత్ నరేష్, రాజా,శంకర్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. మండల కేంద్రంలోని రైతు వేధిక లో సీఎం వీడియో కాన్ఫరెన్స్ లో పలువురు రైతులు చప్పట్ల ద్వారా హర్షం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ యం.యర్రయ్య, ఏవో అరుణకుమారి, ఎంపీపీ వజ్జా రమ్య, ఎంపీటీసీ రేగూరి వాసవి, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, మైశా శంకర్, వేగినాటి లక్ష్మీనర్సయ్య, సీతారాములు, కోర్లకుంట్ల నాగేశ్వరరావు, కడియాల నరేష్, దండా నరసింహారావు, బోయిన వేణు, మోర మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం

**కంగ్టి, జూలై 18, మన సాక్షి :-**



తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి ఊరట కలిగించే గతంలో ఇచ్చిన హామీ మేరకు గురువారం ముఖ్యమంత్రి ఇరవంతి రెడ్డి లక్ష రూపాయల వరకు ఉన్న వ్యవసాయ రుణాలను చెల్లించడానికి రైతుల ఖాతాలో డబ్బులు జమ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా, కంగ్టి మండల తడ్కల్ గ్రామంలోని రైతు వేదిక వద్ద సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై, మల్లారెడ్డి, పెద్ద మల్లారెడ్డి, బాబు సాబ్, బాలప్ప, బ్రహ్మానందరెడ్డి, మనోహర్, తట్టి వీరేశం భగవాన్ సమీర్, ఆకుల రాములు, విట్టల్, సయ్యద్, బాబు సాబ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.



# మల్కాజిగిరిలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జులై 18 మనసాక్షి**

రైతు రుణమాఫీ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన సందర్భంగా మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు మల్కాజిగిరి కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో మల్కాజిగిరి చౌరస్తాలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి టపాకాయలు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ పథకాలన్నీ నెరవేరుతుంది. పది సంవత్సరాలు తెలంగాణ ప్రజలను మోసగిస్తూ బిఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో అన్యాయం చేసిందని అన్నారు.

ఈ కార్యక్రమం లో వెంకటేష్ యాదవ్, జీవన్ రెడ్డి, బి కే శ్రీనివాస్, సంతోష్ రాందాస్, కొంద గౌడ్, నరేందర్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు జీడి సంపత్ గౌడ్, ఉమేష్ సింగ్, వైనాల ప్రవీణ్, పంజా శ్రీనివాస్ యాదవ్, వినోద్ యాదవ్, ఉమేష్ సింగ్, యూత్ అధ్యక్షుడు జీడీ చరణ్ జిత్ గౌడ్, సనాది శంకర్, సురేష్ సింగ్, కన్నే మాల నాగరాజు, సత్యమూర్తి, బాబు, సత్యనారాయణ, బ్రహ్మయ్య, చెన్నరెడ్డి, రొజా రమణి, లత, మైముదా బేగం, శారదా, కనకలక్ష్మి, మంద భాస్కర్, మెహిన్, శంకర్ రావు, భాగ్యరాణి, యాదగిరి, ఇస్తారి, హరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి.

**మందమర్రి రూరల్18జులై మనసాక్షి.**



రైతుల రుణమాఫీ విషయంలో ప్రభుత్వం చెప్పిన మాటకు కట్టుబడి ఉందని చెన్నూరు మాజీ శాసనసభ్యులు నల్లాల ఓదెలు తెలిపారు. గురువారం రోజున శంకర్పల్లి రైతు వేదికలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం రేవంత్ రెడ్డి లక్ష రూపాయల రుణమాఫీని ప్రారంభించిన సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న సందర్భంగా నల్లాల ఓదెలు మాట్లాడుతూ రైతు రుణమాఫీ ప్రకటించిన సందర్భంగా రైతుల ముఖాల్లో సంతోషాలు కనిపిస్తున్నాయని అన్నారు .ఇకనైనా ప్రతిపక్షాలు విమర్శలు చేయడం మానుకొని రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధిలో పాలుపంచుకోవాలని తెలిపారు. రైతాంగం అంతా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి రుణపడి ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి పిఎసిఎస్ చైర్మన్ ఎస్ ప్రభాకర్ రావు మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిద్ధం జనార్ధన్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నీలయ్య బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గందె రామచందర్ మాజీ సర్పంచులు కొమురయ్య .ఆర్ .కమల్ మనోహర్ రావు. అసంపల్లి రాజయ్య. నర్సింగోజు తిరుపతి. చంద్రకళ వ్యవసాయ అధికారి రాజేష్. మండల విస్తరణ అధికారులు ముత్యం తిరుపతి .కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

# గాంధీ కుటుంబం మాట ఇస్తే అది శిలాశాసనం



శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్

**శేరిలింగంపల్లి (జులై 18)మన సాక్షి**

ప్రజలకు న్యాయం చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతోందని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. ఇచ్చిన మాటను నెరవేరుస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి కి ప్రజల తరపున సీఎం రేవంత్ చిత్రపటానికి కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్,కాంగ్రెస్ శ్రేణులతో కలిసి జగదీశ్వర్ గౌడ్ క్షీరాభిషేకం చేశారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**ధర్మారం .జూలై. 18. మన సాక్షి. ప్రతినిధి. ప్రెస్ నోట్**



ధర్మారం మండలం చామన పల్లి గ్రామం నుండి.నిన్న రాత్రి అందాజ 9 గంటల ప్రాంతంలో. చమనపల్లి గ్రామానికి చెందిన మైలారం రాకేష్, 30 సం అను వ్యక్తి తన అత్తగారిల్లు అయిన ఆర్మకొండ కి తన బైక్ పైన వెళ్తుండగా చమణపల్లి గ్రామ శివారులో .తనకి ఎదురుగా వారి గ్రామానికి చెందిన వ్యక్తి అయిన మంచినీళ్ళ రాజేందర్. అను వ్యక్తి తాను నడుపుతున్న బైక్ నీ అతివేగంగా అజాగ్రత్తగా .నడుపుతూ వచ్చి రాకేష్ బైక్ కి టక్కరివ్వగా అతడు కింద పడి తలకి తీవ్ర రక్త గాయాలు అయినవి. అతడిని కరీంనగర్ ఆసుపత్రి తీసుకువెళ్ళే సరికి ఛనిపోయినాడు అని అతని భార్య అయిన స్రవంతి .దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు .శీలం లక్ష్మణ్ ఎస్ ఐ ఆఫ్ పోలీస్ ధర్మారం తెలిపారు.

# రైతు రాజ్యమే రామ రాజ్యం

**మంగపేట జూలై 18, మన సాక్షి ప్రతినిధి**



రైతు రుణమాఫీ సంబురం మండల కేంద్రంలోని వైయస్సార్ సెంటర్లో ఘనంగా నిర్వహించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క చిత్ర పటాలను క్షీరాభిషేకం నిర్వహించారు. కాంగ్రెస్ కిసాన్ సెల్ మండల అధ్యక్షులు చౌలం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించిన రుణమాఫీ సంబురానికి మండల పార్టీ అధ్యక్షులు మైల జయరాంరెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య, ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా రాష్ట్ర రైతులకు ఇచ్చిన హామీ మేరకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వ అని అన్నారు. జాతీయ యువ నాయకులు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల, సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చింత పున్నారావు, దికొండ కాంతారావు, మండవ రామకృష్ణ, పచ్చ శేషగిరిరావు, సిద్ధశెట్టి వైకుంఠం, నాసిరెడ్డి సాంబశివరెడ్డీ, చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, కోండ బాలకృష్ణ, హరికృష్ణ, భగవాన్ రెడ్డి,తదితరులు పాల్గోన్నారు.

# నాగిరెడ్డి పేటలో కాంగ్రెస్ నేతల, రైతుల సంబరాలు.

ముఖ్య మంత్రి చిత్రపటానికి పాలాభిషేకం.

**నాగిరెడ్డి పేట్, జూలై 18, మన సాక్షీ**



రెండు లక్షల రూపాయల రైతుల రుణ మాఫీలో భాగంగా మొదటగా ప్రభుత్వం ఒక లక్ష రూపాయలు రైతుల రుణాలను మాఫీ చేయడం పట్ల గురువారం మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు, రైతులు ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. మండల రెవెన్యూ కార్యాలయం ఎదుట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్య మంత్రి బట్టి విక్రమార్క, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుల చిత్ర పటానికి కాంగ్రెస్ నాయకులు, రైతులు కలిసి పాలాభిషేకం చేశారు. మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు.టపాసులు కాల్చారు. అనంతరం రైతు వేదికలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ లో వారు పాల్గోన్నారు. అసెంబ్లీ ఎన్నికలప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తెలంగాణ రాష్ట్రంలో రెండు లక్షల రూపాయలు రైతు రుణాలను మాఫి చేస్తామని కాంగ్రెస్ పార్టీ రైతులకు హామీ ఇచ్చిందని, ఇచ్చిన రైతు రుణ మాఫీ వాగ్దానాన్ని ప్రస్తుతం మొదటగా లక్ష రూపాయల రుణాలను ఏకకాలంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాఫీచేసి హామీని నిలబెట్టుకున్నారని మండల కాంగ్రెస్ అద్యక్షులు శ్రీధర్ గౌడ్, విఠల్ రెడ్డి, రాంచంద్రా రెడ్డి, బోయిని విఠల్ లు తెలిపారు. రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాజ్ దాస్ , మండల కాంగ్రెస్ నాయకులు విఠల్ రెడ్డి, రాంచంద్రా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణ్, ఇమామ్, బాల్ రెడ్డి,ఏవో విజయ్ శేఖర్, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, రైతులు ,తదితరులు పాల్గోన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**వేములపల్లి,జూలై 18, మన సాక్షి:**



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా రైతులకు ఇచ్చిన హామీ మేరకు ఏకకాలంలో రైతు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు బీరవెల్లి సతీష్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని రావులపెంట గ్రామంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రానున్న 15 రోజుల్లో మిగతా రైతుల రెండు లక్షల రుణమాఫీ కూడా ఏకకాలంలో చేయడం జరుగుతుందని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.రైతు రాజ్యమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దొంతిరెడ్డి సుధాకర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, ఉత్తర్ల సురేష్, మరి ఆనందం, అంజిరెడ్డి,ఇంద్రపల్లి సునీల్, వెంకన్న, ఎల్లయ్య, లింగస్వామి, నాగరాజు, లక్ష్మయ్య, పవన్, నరేష్, రమేష్, రాజు, గంగరాజు, సైదులు, శంకర్, పాల్గొన్నారు.

# రైతు బాంధవుడు సీఎం రేవంత్ రెడ్డి

**రంగారెడ్డి జిల్లా, ఆమనగల్లు ప్రతినిధి,జులై 18 మనసాక్షి:**



కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ ప్రక్రియ ప్రారంభం సందర్భంగా సంతోషం వ్యక్త పరుస్తూ స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి గురువారము ఆమనగల్లు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నేతలతో కలిసి ఆమనగల్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తెల్లమల్ల జగన్ ఆధ్వర్యంలో బైకు ర్యాలీ నిర్వహించి సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు.ఎమ్మెల్యే కసిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని సోనియమ్మ ఆశీస్సులతో రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15 నాటికి రైతులకు రుణమాఫీ చేస్తామని ఎన్నికల్లో ప్రజలకు రైతులకు చెప్పడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతు రుణమాఫీ ప్రక్రియ ప్రారంభం అవుతుంది అన్నారు.ఇచ్చిన మాటప్రకారం 2 లక్షల రుణమాఫీ మూడు విడుతలాగా చేస్తున్న సందర్భంలో సీఎం రేవంత్ రెడ్డికి కల్వకుర్తి నియోజకవర్గ ప్రజల తరపున హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కృష్ణ నాయక్,వసపుల శ్రీశైలం, మాజీ మండల అధ్యక్షులు, దావా ధనుంజయ,మండ్లి రాములు,విజయ్,ప్రసాద్, అబ్దుల్ ఖాదర్, అసెంబ్లీ జనరల్ సెక్రటరీ అలీమ్ ఎన్ఎస్యుఐ జిల్లా కార్యదర్శి ఫరీద్, సోషల్ మీడియా కన్వీనర్లు నాజర్,మహేష్, బాబా సురేష్ వెంకటేష్, కరీం, మైసయ్య, శేఖర్ గౌడ్, కాలే మల్లయ్య మహేష్, సురేష్, రామకృష్ణ, శ్రీను,కుమార్ గౌడ్,రహీం, శివ శీను నాయక్ హరిలాల్, రైతులు,పాల్గొన్నారు

# భవానంద ఆశ్రమంలో ప్రత్యేక పూజలు

**గజ్వేల్,జూలై18,మనసాక్షి**



మర్కుక్ మండలం భవానందాపూర్ గ్రామంలోని శ్రీ పాండురంగ ఆశ్రమంలోని 93వ ఆషాడ ఉత్సవాల్లో భాగంగా గురువారం నాడు శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు సంస్థ వ్యవస్థాపక,అధ్యక్షులు భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు పుష్ప దంపతులు.ఈ సందర్భంగా రామకోటి రామరాజు మాట్లాడుతూ పాండురంగని కరుణ కటాక్షాలతో పాడిపంటలు సమృద్ధిగా పండి రైతు చల్లగా ఉండాలని కోరారు.హరేరామ హరేకృష్ణ నామ స్మరణ చేయడం వల్ల మనస్సుకు మనశాంతి కలుగుతుందన్నారు.రామ నామ స్మరణ సర్వ పాప హరణ అన్నారు.కడవరకు తోడుండేది రామనామం ఒక్కటే అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కులకర్ణి రఘు, కొండకండ్ల పవన్ కుమార్ శర్మ,తదితరులు పాల్గొన్నారు.

# పాండురంగ ఆశ్రమంలో ముగిసిన ఆషాడ ఉత్సవాలు

**గజ్వేల్,మర్కుక్,జూలై18,మనసాక్షి**



సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాండురంగ ఆశ్రమంలో గురువారం అత్యంత వైభవోపేతంగా 93వ ఆషాడ ఉత్సవాలు ముగిశాయి,ఉదయం నుంచే స్వామివారి దర్శనానికి భక్తులు పెద్ద సంఖ్యలో వరుస క్రమంలో స్వామివారిని దర్శించుకున్నారు. నూతనంగా నిర్మించిన సాద మండపంలో మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.హరే రామ నామ సంకీర్ణం తో ఆశ్రమం ప్రాంగణం మారుమోగుతోంది, రుక్మిణి పాండురంగ స్వామిని దర్శించుకుంటే సర్వపాపాలూ వైదొలగుతాయని అష్టైశ్వర్యాలు చేకూరుతాయని ప్రజల విశ్వాసం అని ఆశ్రమ పురోహితులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మదునూరి వెంకటరమణ శర్మ,అప్పాల సత్యనారాయణ శర్మ,అప్పల రసరాజ శర్మ,విఠల శర్మ, శశిధర్ శర్మ,అప్పాల మాధవ శర్మ, రాధాపతి శర్మ, శివకుమార్ శర్మ,భవానంద శర్మ,శ్రీదర్ శర్మ,ఆశ్రమ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ మాట- అంగన్వాడి బాట

**టేక్మాల్ జులై 18మన సాక్షి ప్రతినిధి:-**

మెదక్ జిల్లా టేక్మాల్ మండలలోని షాబాద్ గ్రామపంచాయతీ పరిధిలోని నాలుగు అంగన్వాడి కేంద్రాలు టీచర్ లు కలిసి అంగన్వాడి కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అమ్మ మాట – అంగన్వాడి బాట కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అంగన్వాడీలో నూతన విద్యా విధానం ద్వారా నర్సరీ విద్యా బోధన అంగన్వాడీలను పటిష్టం చేయటం కోసం లబ్ధిదారులను ఎన్రోల్మెంట్ పెంచటం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాన్ని జులై 15 నుంచి 20వతేది వరకు వివిధ రకాలుగా లబ్ధిదారులను కలుసుకొని అంగన్వాడీ కేంద్రాలకు ఎన్రోల్మెంట్ పెంచే విధంగా సమాయత్త కార్యక్రమాన్ని చేపట్టింది. అంతేకాకుండా త్వరలో ఫ్రీ స్కూల్ పిల్లలకు ప్రభుత్వం అందించటం నర్సరీ నుండి ఇంగ్లీష్ విద్యా విధానాన్ని అమలు చేయడం డోర్ టు డోర్ క్యాంపెయిన్ చేయడం మొదలగు కార్యక్రమాలను నిర్దేశించింది. అందులో భాగంగా ర్యాలీ ద్వారా ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు .ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన పథకంలో రెండున్నర ఏండ్ల నుండి మూడున్నర ఏండ్ల లోపు చిన్నారులకు అంగన్వాడీ కేంద్రాల్లో ఆట పాటలతో కూడిన విద్యను అందించనున్నారని తెలియజేశారు. అందువలన పిల్లలను తమ తల్లిదండ్రులు అంగన్వాడి కేంద్రాలలో చేర్పించాలని అంగన్వాడి టీచర్లు కోరారు. ఈ కార్యక్రమంలో శాబాద్ గ్రామ పంచాయతి అంగన్వాడి టీచర్లు వి.వెంకటలక్ష్మి, కె.సుజాత, యం.లలిత, యం.కుమారి, ఆయమ్మలు ఆర్.మంజుల, వి,వెలిబాయ్ ఆశ వర్కర్లు సురేఖ ,దివ్య చందన ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.అంజమ్మ అంగన్వాడి కిశోర బాలబాలికలు ప్రాథమిక పాఠశాల పిల్లలు పలువురు పాల్గొన్నారు.

# కాదులూరు లో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం

**టేక్మాల్ జులై 18, మన సాక్షి ప్రతినిధి:-**



మెదక్ జిల్లా టేక్మాల్ మండలం కాదులూరు గ్రామంలో మూడు అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా గ్రామంలోర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రైవేట్ స్కూలు వద్దు...ప్రభుత్వ స్కూల్ ముద్దు.. అంటూ కిశోర బాల బాలికలు తమ తమ బాల్య వయస్సు అంగన్వాడి కేంద్రాలలో అక్షరాలు నేర్చుకోవడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్ ప్రమీల, లక్ష్మి, జయరాన్ని, కార్యకర్త, కంశమ్మ, హారిక, మరియు అంగన్వాడి పిల్లలు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# టేక్మాల్ లో రైతు రుణమాఫీ సంబరాలు

**టేక్మాల్ జులై 18 మన సాక్షి ప్రతినిధి:-**



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం మేనిఫెస్టోలో రెండు లక్షల రుణమాఫీ పథకాన్ని ఏకకాలంలో రుణమాఫీ చేయడం కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటను నిరూపించుకున్నారని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని రైతు వేదికలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి టపాకాయలు పేల్చి కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి యాదయ్య, తాసిల్దార్ కృష్ణ, ఎంపీడీవో రియాజుద్దిన్, మండలా వ్యవసాయ అధికారి రాంప్రసాద్, టేక్మాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్, మండల సీనియర్ నాయకులు మాన్ కిషన్, మల్లారెడ్డి, విట్టల్ గౌడ్, సుధాకర్ మజార్, సంగమేశ్వర గౌడ్, సేవాలల్ నారాయణ, నరసింహారెడ్డి, సాగర్, భక్తుల కిషోర్, విష్ణువర్ధన్ రెడ్డి, బిక్షపతి సాయిలు అవినాష్, శ్రీధర్ చారి, సత్యం, రవి,అబ్రహం సర్దార్, సామెల్, శ్రీకాంత్ కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని సంబరాలు చేసుకున్నారు.

# డాక్టర్ అర్చనకు అభినందన



**నారాయణపేట టౌన్ జూలై 18 మనసాక్షి :-**

నారాయణపేట కు చెందిన అర్చన డాక్టర్ అర్హత పొందిన సందర్భంగా గురువారం సాయంత్రం బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగు రావు నామాజీ అభినందించి ఘనంగా సన్మానించారు.మిఠాయి తినిపించారు.బిజెపి జిల్లా కోశాధికారి సిద్ది వెంకట్ రాములు,కౌన్సిలర్ విశాలాక్షి దంపతుల కూతురు సిద్ది అర్చన కజకిస్తాన్ లో ఎంబిబిఎస్ పూర్తి చేశారు.భారత ప్రభుత్వం నిర్వహించిన అర్హత పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచి అర్హత సాధించారు. ఈ సందర్భంగా నాగురావు తో పాటు కాలనీ వాసులు సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా నాగురావు నామాజీ మాట్లాడుతూ తల్లిదండ్రులు సిద్ది వెంకట్ రాములు విశాలాక్షి ఆశయం మెరకు పట్టుదలతో చదివి అర్చన వారి ఆశయం నెరవేర్చడం అభినందనీయం అన్నారు.ఒక డాక్టర్ గా పేదలకు సేవ చేసి అందరి మన్ననలు పొందాలని సూచించారు.

# ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

**టేక్మాల్ జులై 18 మన సాక్షి:-**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం లో భాగంగా టేక్మాల్ ఎంపిడివో కార్యాలయం ముందు వన మహోత్సవ ఉత్సవంలో భాగంగా మండల స్పెషల్ ఆఫీసర్ యాదయ్య మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేకాధికారి మాట్లాడుతూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాల్సిన భాద్యత అందరి పైన ఉందని అందుకే ప్రతీ ఒక్కరు మొక్కలు నాటాలని అన్నారు. మొక్కలు నాటితేనే వర్షాలు కురుస్తాయని, అలాగే వాతావరణ సమతుల్యత కాపాడిన వారమవుతామన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రియాజోద్దీన్, ఏపీఓ పౌల్, పంచాయతీ సెక్రెటరీ కమలబాయి, టిఏ లక్ష్మయ్య, ఎఫ్ఏ రాములు తదితరులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీని వంద శాతం పూర్తి చేయాలి. జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.

**నారాయణపేట టౌన్, జూలై 18 మనసాక్షి :-**




తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు రుణ మాఫీ ద్వారా జమ అయ్యే ఋణం గైడ్ లైన్స్ ప్రకారం రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా నేరుగా రైతులకు చేరేలా బ్యాంకర్లు, వ్యవసాయ విస్తరణ అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా స్థాయి బ్యాంకర్ల తో ఏర్పాటు చేసిన సమావేశంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్, ట్రైనీ కలెక్టర్ గరీమా నరులతో కలిసి రైతు రుణమాఫీ మార్గదర్శకాల అమలుపై కలెక్టర్ సిక్తా పట్నాయక్ దిశా నిర్దేశం చేశారు. మొదటి విడతలో నారాయణపేట జిల్లాలోని 28, 684 మంది రైతులకు గాను రూ. 165.45 కోట్ల రూపాయలు రైతులకు రుణ మాఫీ లబ్ధి చేకూరుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం అందజేస్తున్న రుణమాఫీ రైతులకు ఎలాంటి ఇబ్బందులు పెట్టకుండ వారి రుణఖాతాలో జమ అయిన డబ్బులను నేరుగా రైతులకే అందేటట్లు చూడాలన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రతి రైతు వేదికలో రైతుల జాబితాను ప్రదర్శించాలన్నారు. రైతులకు సంబంధించిన 1 బి, అదార్ కార్డు , భూమికి సంబంధించిన్ పాస్ పుస్తకం తదితర డాకుమెంట్స్ తీసుకొని రెనివల్ కోసం బ్యాంకు కు రావాల్సి ఉంటుందని తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతి లో కూడా రైతులకు సంబంధించి వివరాలతో కూడిన బ్యానర్లు ఏర్పాటు చేయాలని జిల్లా వ్యవసాయ అధికారిని ఆమె ఆదేశించారు. 30 రోజుల పాటు వ్యవసాయ విస్తరణ అధికారులు అందుబాటులో ఉండి రైతు రుణమాఫీ రైతులకు చేరేలా చూడాలన్నారు. లిస్టు లో రైతుల పేర్లు లేని యెడల జిల్లా వ్యవసాయ అధికారిని సంప్రదించాలని ఆమె తెలిపారు. 2018 డిసెంబర్ 12 నుంచి 2023 డిసెంబర్ 9 వరకు రుణాలు తీసుకున్న రైతులకు ఆగస్టు నెలాఖరి వరకు రెండు లక్షల రుణమాఫీ వర్తిస్తుందని కలెక్టర్ స్పష్టం చేశారు. సమావేశంలో పలువురు బ్యాంకు మేనేజర్లు ప్రస్తావించిన సమస్యలకు కలెక్టర్ పరిష్కార మార్గాలను సూచించారు. బ్యాంకులకు వచ్చే రైతుల పట్ల బ్యాంకుల మేనేజర్లు, సిబ్బంది మర్యాదపూర్వకంగా మెలగాలని చెప్పారు. జిల్లాలో రైతు రుణమాఫీని వంద పూర్తిచేసి రాష్ట్రస్థాయిలో జిల్లాను మొదటి వరుసలో ఉంచాలని ఈ సందర్భంగా బ్యాంకర్లను కలెక్టర్ కోరారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ రైతు రుణమాఫీ అమలు ఒక పండగ వాతావరణంలో కొనసాగేలా చూడాలని, మరీ ముఖ్యంగా ఇది ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గ%శీ%లోని జిల్లా అనేది బ్యాంకర్లు, వ్యవసాయ అధికారులు గుర్తుపెట్టుకోవాలని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో ఎల్ డిఎం విజయ్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, ఎస్ బి ఐ , యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా , తెలంగాణా గ్రామీణ బ్యాంకు, కోపరేటివ్ బ్యాంకు, ఇతర బ్యాంకుల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ లో రుణమాఫీ సంబరం, భారీ ర్యాలీ.

**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్, జులై 18, మనసాక్షి :**



రుణమాఫీ రానే వచ్చింది. ఇది అన్నదాతల్లోనూ, అటు కాంగ్రెస్ శ్రేణుల్లోనూ ఎనలేని ఉత్సాహాన్ని తెచ్చింది. షాద్ నగర్ పట్టణంలో భారీ ర్యాలీ లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొని పెద్ద ఎత్తున నృత్యాలు చేయగా, పార్టీ నేతలు అన్నదాతలు కూడా ఆయనతో అడుగులు కలిపారు. మరోవైపు రైతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి తమ కృతజ్ఞత చాటుకున్నారు. పట్టణ పరిధిలో జరిగిన ఈ కార్యక్రమం వివరాలు లోకి వెళితే. ఎన్నికలకు ముందు రైతులకు రెండు లక్షల రుణమాఫీ కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. పార్టీ అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో ఆగస్టు లోపు రుణమాఫీ చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ మేరకు ముందస్తుగా షాద్ నగర్ అసెంబ్లీకి 75, 64, 33, 287 రూపాయల రుణమాఫీని ప్రకటించారు. ఈ రుణమాఫీ వల్ల నియోజకవర్గంలో 13,462 మంది రైతులకు లబ్ధి చేకూరింది. మండలాల వారిగా తీసుకుంటే ఫరూక్ నగర్ మండల పరిధిలో 3722మంది రైతులకు 20,15,80,397 కోట్ల రుణమాఫీ జరగగా, జిల్లేడు చౌదరిగుడా మండలంలో 23 మంది రైతులకు 12, 47, 66,101 కోట్లు మాఫీ జరిగింది. ఇక కేశంపేట మండలంలో 3616 మంది రైతులకు 20,60,80,911 కోట్లు, కొందుర్గు మండలంలో 1959 మంది రైతులకు 11,41,55,024 కోట్లు, కొత్తూరు మండలంలో 968 మంది రైతులకు 5,19,15,655 కోట్లు, నందిగామ మండలంలో 1064 మంది రైతులకు 5,79,35,199 కోట్ల రుణమాఫీ జరిగింది. ఇది కేవలం తొలివిడత మాత్రమేనని నియోజకవర్గంలోని అందరూ రైతులకు ఖచ్చితంగా రుణమాఫీ జరుగుతుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వెల్లడించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి పట్టణ కూడలి వరకు భారీ ఊరేగింపు జరిగింది.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే రైతులతో కలిసి పెద్ద ఎత్తున డాన్స్ చేయడం అందరిని

అలరించింది. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నియోజకవర్గ నలుమూలల నుంచి తరలివచ్చిన కార్యకర్తలు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. భారీ ర్యాలీతో పట్టణ పాత జాతీయ రహదారి పై పెద్ద ఎత్తున సందడి నెలకొంది. నవ్వుతో న భవిష్యత్తు అన్న రీతిలో జరిగిన ఈ కార్యక్రమం నేతలు కార్యకర్తలలో భారీ ఉత్సాహాన్ని నింపింది.

# డ్రగ్స్,గంజాయికి అలవాటు పడి జీవితాలను బలి చేసుకోవద్దు

**సూర్యాపేట,జులై 18,మన సాక్షి:**

మత్తు పదార్థాల నిర్మూలనలో యువత భాగస్వామ్యం కావాలి డిఎస్పి గొల్లూరి రవి






డ్రగ్స్ గంజాయి తదితర మత్తుపదార్థలకు యువత అలవాటు పడి తమ జీవితాలను బలి చేసుకోవద్దని సూర్యాపేట డిఎస్పి గొల్లూరి రవి సూచించారు.జిల్లాఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు డ్రగ్స్ నిర్మూలన అవగాహన కార్యక్రమం గురువారం శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి రవి మాట్లాడుతూ మత్తు పదార్థాల నిర్మూలనలో యువత భాగస్వామి కావాలని కోరారు. విద్యార్థులందరూ కూడా డ్రగ్స్, గంజాయి తదితర ఆరోగ్యానికి హానికరమైన పదార్థాల గురించి తెలుసుకొని వాటికి దూరంగా ఉండాలని కోరారు. చదువుకున్న విద్యార్థులు అందరూ తాము డ్రగ్స్ కు దూరంగా ఉండటమే కాకుండా సమాజంలోని తమ కుటుంబంలోని మిగతా వారందరిని, స్నేహితులను కూడా మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా కృషి చేయాలని ఆకాంక్షించారు. శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాలలో యాంటీ డ్రగ్స్ కమిటీలు ఏర్పాటు చేస్తున్నాం అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో పట్టణ ఇన్స్పెక్టర్ జి.రాజశేఖర్, కళాశాల డైరెక్టర్ కిరణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాని కి పాలాభిషేకం.

**కొడంగల్ జులై 18 మన సాక్షి.**



కొడంగల్ నియోజకవర్గం వ్యాప్తంగా, దౌల్తాబాద్ మండలం బాలంపేట, దేవరపసల్వాద్, లొట్టిగుండ తండా గ్రామపంచాయతీలో, రైతు రుణమాఫీ సంబరంగా ఘనంగా నిర్వహించి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని పాలభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి 2023 డిసెంబర్ శాసనసభ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ కాంగ్రెస్ ప్రభుత్వం ది అని . రైతు రాజ్యమే రామ రాజ్యమని భావించే కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. అదేవిధంగా ఆగస్టు 15లోగా రైతు రుణమాఫీ చేస్తామని పార్లమెంట్ ఎన్నికల ప్రచారం లో చెప్పం తెలంగాణ ప్రభుత్వం రాహుల్ గాంధీ రైతులకు 2 లక్షల రుణమాఫీ చేస్తామని ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రుణమాఫీ లక్ష రూపాయల వరకు మాఫీ చేయడం జరిగిందని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఒక హామీలను నెరవేరుస్తారని మరోసారి ప్రజలకు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కే. వెంకట్ రాములు, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు, మోహన్ నాయక్, ఎల్జి తండా పార్టీ అధ్యక్షుడు చందర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జంగం వీరన్న, ప్రమోద్ రావు, నారాయణ,జర్నలిస్టు రమేష్ నాయక్ , గోవిందు,గ్రామ అధ్యక్షుడు రాజు , జల్ సింగ్ నాయక్, బాలు నాయక్, మైపాల్ నాయక్ ,కారోబార్ హరిచంద్ర నాయక్, ఎండి గౌస్, కృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఆరు గ్యారంటీల అమలుతోనే కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**- మాజీ మంత్రి దామోదర్ రెడ్డి**

**సూర్యాపేట,జులై 18,మన సాక్షి:**

ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను ఆరు నెలల వ్యవధిలోనే అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీదేనని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి లు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో ని వైట్ హౌజ్ లో ఆత్మకూర్ ఎస్ మండలంలోని మంగలి తండా మాజీ సర్పంచ్, బీ ఆర్ ఎస్ నాయకులు లూనావత్ నాగరాజు తో పాటు 50 మంది కార్యకర్తలు, నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇచ్చిన హామీలను సంపూర్ణంగా అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని చూసి వివిధ పార్టీల నుండి భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని చెప్పారు. రానున్న రోజుల్లో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో నూటికి నూరు శాతం అన్ని స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకుంటామని అన్నారు. రాహుల్ గాంధీ సూచనతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రివర్గం ఏకకాలంలో రెండు లక్షల రైతు రుణమాఫీ చేయడంతో అన్నదాతలు ఆనందంగా ఉన్నారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో కృష్ణ, అమ్మ, కీర్య నాయక్, గణేష్, డి సైదులు, శ్రీను, కాళు, సైదులు తోపాటు మరో 50 మంది కార్యకర్తలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ సీనియర్ నాయకులు సత్తిరెడ్డి, మద్ది సుధాకర్ రెడ్డి, ఎలిమినేటి రమేష్, కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్, తన్నీరు చిన్న నరసయ్య, దవుడ, ఎల్ రామ్మూర్తి, కాలు,నరేందర్ నాయుడు. పాల్గొన్నారు.

# జన సైనికుడికి ప్రమాద బీమా చెక్కు అందజేత




**అడవిదేవులపల్లి,జులై 18,మన సాక్షి:**

పార్టీని భుజాలపై మోసే కార్యకర్తల పట్ల ముందు చూపు వారి కుటుంబ సభ్యులకు భరోసా కల్పిస్తున్న గొప్ప నాయకుడు పవన్ కళ్యాణ్ అని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు స్పష్టం చేశారు. అడవిదేవులపల్లి గ్రామానికి చెందిన జన సైనికుడు పాశం గోపి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో వారి కుటుంబానికి 5 లక్షలు ప్రమాద బీమా చెక్కును వాలంటీర్ కోట్రా గోవర్ధన్ ద్వారా నాగబాబు చేతుల మీదుగా గురువారం హైదరాబాద్ జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ కార్యకర్తలను కంటికి రెప్పలా చూసుకునే పవన్ కళ్యాణ్ పార్టీ సభ్యత్వం తీసుకునే ప్రతి కార్యకర్తకు 5 లక్షల ప్రమాద బీమా కల్పించడం ద్వారా ఏదైనా అనుకోని పరిస్థితుల్లో కార్యకర్త మరణించినా ప్రమాదానికి గురైనా వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందే విధంగా చేయూతనిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంఛార్జి నేమూరి శంకర్ గౌడ్,జనసేన నాయకులు సాగర్ ఆర్ కె నాయుడు,గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు రాధారం రాజలింగం,వీరమహిళ విభాగం అధ్యక్షురాలు కావ్య,ఎల్బీనగర్ నియోజకవర్గం ఇంచార్జి శిరీష, మునుగోడు నియోజకవర్గం ఇంచార్జి గోకుల రవీందర్ రెడ్డి,ఉమ్మడి నల్గొండ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ కోట్రా గోవర్ధన్ జనసైనికులు పాల్గొన్నారు.

# లక్ష రూపాయల రుణమాఫీ పై హర్షం వ్యక్తం

**- భారీ బైక్ ర్యాలీ**

**పెన్ పహాడ్,జులై 18,మన సాక్షి:**



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతు రుణమాఫీ పై ఇచ్చిన హామీ మేరకు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష రూపాయల రైతులకు రుణమాఫీ అమలు అవుతున్న సందర్భంగా గురువారం పెన్ పహాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముల సురేష్ రావు ఆధ్వర్యంలో, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మామిడి వెంకన్న అధ్యక్షతన భారీ ర్యాలీ ఏర్పాటు చేయడం జరిగినది. ఇట్టి కార్యక్రమానికి మండల స్థాయి కాంగ్రెస్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, కార్యకర్తలను రైతులు ర్యాలీలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మండల కేంద్రమైన పెన్ పహాడ్ రైతు వేదిక వద్ద లక్ష రూపాయల రుణమాఫీ పై సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్,రాష్ట్ర పీసీసీ కార్యదర్శి తూముల భుజంగరావు,వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ ఆర్తి కేశవులు,మాజీ సర్పంచ్ బండి రామకృష్ణారెడ్డి,మాజీ జెడ్పిటిసి పిన్నిని కోటేశ్వరరావు, ఒగ్గు వెంకన్న, ఇటికాల శ్రీను, రామినేని నవీన్, శ్యాంసుందర్, చెనగని రాంబాబు, మైనార్టీ నాయకులు ఎస్ కే సయ్యద్ ( సైదులు), కత్తి రవీందర్,నకిరే కంటి వెంకన్న, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మామిడి సైదులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ శాఖ అధ్యక్ష కార్యవర్గము యువజన కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ అభిమానులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు..

# రైతుల రుణమాఫీతో సంబరం




**వేములపల్లి,జులై 18,మన సాక్షి:**

రైతులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏకకాలంలో మొదటి విడతలో లక్ష రూపాయల వరకు రుణమాఫీ ప్రకటించడం పట్ల రైతుల కండ్లల్లో ఆనందం నెలకొంది. ఈ సందర్భంగా గురువారం మండల కేంద్రంలో రైతులు ర్యాలీ నిర్వహించారు అనంతరం రైతు వేదికలో జరిగిన వీడియో కాన్ఫరెన్స్లో అధికారులు రైతులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో తమడ బోయిన అర్జున్ కాంతారెడ్డి కృపయ్య రైతులు తదితరులు పాల్గొన్నారురైతులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏకకాలంలో మొదటి విడతలో లక్ష రూపాయల వరకు రుణమాఫీ ప్రకటించడం పట్ల రైతుల కండ్లల్లో ఆనందం నెలకొంది. ఈ సందర్భంగా గురువారం మండల కేంద్రంలో రైతులు ర్యాలీ నిర్వహించారు అనంతరం రైతు వేదికలో జరిగిన వీడియో కాన్ఫరెన్స్లో అధికారులు రైతులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో తమడ బోయిన అర్జున్, కాంతారెడ్డి , కృపయ్య , రైతులు తదితరులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం

**కొల్చారం, జులై 18,మన సాక్షి**



మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరకు ఏకకాలంలో రెండు లక్షలు రుణమాఫీ గురువారం నుండి అమలు చేస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి రైతులతో కలిసి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం టపాకాయలు కాల్చి, మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మల్లేశం గౌడ్ మాట్లాడుతూ రైతుల కష్టాలు తెలిసిన నాయకుడు రేవంత్ రెడ్డి అని, ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీ చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి ప్రతిపక్షాలు ఓర్వలేక పోతున్నాయని ఆయన ఆరోపించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమన్న గారి రవీందర్ రెడ్డి, నాయిని వెంకట్ గౌడ్ గజినీ,శివప్పగారి శ్రీశైలం, శ్రీనివాస్ రెడ్డి, మధుసూదన్, రెడ్డి,మరెల్లి అనిల్, దర్జీ రాజు, వెంకట్ గౌడ్, గొండ కృష్ణ,మన్నే శ్రీనివాస్,శేఖర్, గడ్డమీది నర్సింలు,చంద్ర శేఖర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మహిళ చట్టాలపై అవగాహన.

**నారాయణపేట టౌన్, జూలై 18 మనసాక్షి :-**




జిల్లా కేంద్రంలోని శివాజీ నగర్ లో ఉన్న ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు బాల్య వివాహాలు, ఈవ్ టీజింగ్, సోషల్ మీడియా హరాస్మెంట్, పాక్సో యాక్ట్, సైబర్ క్రైమ్స్, గృహ హింస, షీ టీమ్స్, భరోసా సెంటర్, బాల్య వివాహలు మరియు తదితర అంశాలపై విద్యార్థుల కు షీ టీం పోలీసులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షి టీమ్ పోలీసులు బల రాజు, సమీనా మాట్లాడుతూ ముఖ్యంగా మహిళలపై చిన్నపిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టాలనే ఉద్దేశంతోనే ఈ అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. యుక్తవయసులో ఉన్న తమ పిల్లల దైనందిన కార్యకలాపాలను తల్లిదండ్రులు ఎల్లప్పుడూ గమనిస్తూ ఉండాలని, బాల్యవివాహాలను ప్రోత్సహించరాదన్నారు. విద్యార్థులు ముఖ్యంగా సామాజిక మధ్యమాలైనా ఫేస్బుక్, వాట్సప్, ఇన్స్టాగ్రామ్ వంటి వాటి వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని, సైబర్ నేరాల బారిన పడకుండా అందరు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరానికి గురైతే 1930 కి సమాచారం ఇవ్వాలని సూచించారు. జిల్లా పరిధిలో మహిళల, విద్యార్థుల రక్షణ మరియు భద్రత కొరకు షీ టీమ్స్ పనిచేస్తున్నాయని ఏలాంటి ఆపద సమయం లోనైనా షీ టీమ్ నంబర్ 8712670398 కి పిర్యాదు చేయవచ్చు అని తెలిపారు. మంచిగా చదువుకొని భవిష్యత్తును తీర్చిదిద్దుకునేలా జాగ్రత్తలు పాటించాలని విద్యార్థులను కోరారు. ఆపదలో ఉన్నవారు టోల్ ఫ్రీ నంబర్స్ 1930,108,100,112 లకు ఫోన్ చేసి పోలీసు మరియు ఇతర శాఖల యంత్రాంగం యొక్క సేవలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, షి టీమ్ పోలీసులు బల రాజ్, సమీనా, విద్యార్థులు మొదలగు వారు పాల్గొన్నారు.



# మొక్కలు నాటిన ఎక్సైజ్ అధికారులు

**రంగారెడ్డి జిల్లా, ఆమనగల్లు ప్రతినిధి, జులై 18 మనసాక్షి:**

ఆమనగల్లు ఎక్సైజ్ పరిధిలోని తలకొండ పల్లి మండల పరిధిలోని బదనాపూర్ గ్రామంలో గురువారం ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో రైతు కృష్ణ గౌడ్ శివ కుమార్ గౌడ్ల పొలాలలో 1000 ఖర్జూర ఈత తాటి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సిఐ బద్యనాథ్ చౌహాన్ మాట్లాడుతూ వన మహోత్సవంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టామని నాటిన ఖర్జూర ఈత తాటి మొక్కను కాపాడుకోవాలని ఎక్సైజ్ సిఐ గౌడ కులస్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ అరుణ్ కునర్, హెడ్ కానిస్టేబుల్ శంకర్, ఈసిలు బాబు,లోయ, పాల్గొన్నారు.

# అంబరాన్ని అంటిన తీజ్ సంబరాలు

**నేలకొండపల్లి, జులై 18 మన సాక్షి:**





మండలం లోని మంగాపురం తండా లో గురువారం తీజ్ సంబురాలు అంగరంగ వైభవంగా జరిగాయి. బంజారా, లంబాడీ సంస్కతి సాంప్రదాయానికి చాటి చెప్పే పండుగ సందర్భంగా అంబరాన్ని అంటేలా సంబురాలు చేశారు. మేళతాళాలతో, డప్పు, వాయిద్యాలతో వేడుకగా చేశారు. తొమ్మిది రోజుల పాటు అత్యంత వైభవంగా జరుపుకున్నారు. ముగింపు సందర్భంగా నృత్యాలు చేస్తూ సందడి చేశారు. మొక్కలు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూక్యా సుధాకర్, గిరిజన సంఘం ప్రతినిధులు తేజావత్ గిరి, తేజావత్ కోటేశ్వరరావు, భూక్యా చీనా నాయక్, నరేష్, భూక్యా సీత, మల్లికార్జున్, సత్యనారాయణ శంకర్, భూక్య సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం




**కుత్బుల్లాపూర్ జూలై 18 (మన సాక్షి )**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ లో రైతులకు ఏకకాలంలో లక్ష రూపాయల వరకు రైతులకు రుణమాఫీ చేయడం జరిగినందున . కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ లో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ కి ,సీఎం రేవంత్ రెడ్డి కి డిప్యూటీ చీఫ్ మినిస్టర్ మల్లు బట్టి విక్రమార్క చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ఏ బ్లాక్ అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్, బి -బ్లాక్ అధ్యక్షులు బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు దమ్మని శ్రవణ్ కుమార్, సీనియర్ నాయకులు డాక్టర్.అవిజె జేమ్స్, సిద్దనోళ్ల సంజీవ్ రెడ్డి , డివిజన్ అధ్యక్షులు ఎండీ లాయక్, వన్నీరు గణేష్, పెరికె శివ, పండరి రావు, సంతోష్ ముదిరాజ్, పల వెంకటేష్, సోమన్న శ్రీధర్ రెడ్డి, జాకీర్, రాధాకృష్ణ, బేకు శ్రీనివాస్, అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, కొంపల్లి అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, దుండిగల్ అధ్యక్షులు నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రైతులగురించి ఆలోచించే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్

**జగిత్యాల జిల్లా ప్రతినిధి,జులై18,(మన సాక్షి)**

రాష్ట్ర రైతాంగానికి ఒక లక్ష రూపాయాల రుణాలను కాంగ్రెస్ ప్రభుత్వం మాఫీ చేస్తున్న సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నివాసం నుండి ర్యాలీగా వెల్లి స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద వద్ద రాహుల్ గాంధీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత



**నేలకొండపల్లి, జులై 18 మన సాక్షి :**

పర్యావరణ పరిరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత అని మధుకాన్ షుగర్ అండ్ పవర్ ఇండ్రస్టీస్ యం.డీ. నామ కృష్ణయ్య సూచించారు. మండలం లోని రాజేశ్వరపురం వద్ద నున్న మధుకాన్ షుగర్ అండ్ పవర్ ఇండస్ట్రీస్ లో వన మహోత్సవం ను నిర్వహించారు. ఫ్యాక్టరీలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం లో ప్రతీ ఒక్కరూ సామాజిక బాధ్యత గా పాల్గొనాలని సూచించారు. మానవాళి కి ఎక్కువ లబ్ది చేకూరే విధంగా ఉండే మొక్కలను నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల జనరల్ మేనేజర్ అజయ్కుమార్, అసిస్టెంట్ కమీషనర్ రవీందర్రావు. ఫ్యాక్టరీ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ కోటయ్య, ఉద్యోగులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కన్నకూతురుపైనే బలాత్కారం

## పోక్సో చట్టం కింద దగుల్బాజీ అరెస్ట్

**హైదరాబాద్:** ఓ దగుల్బాజీ తండ్రి కన్న కూతురిపై లైంగికదాడికి పాల్పడ్డాడు. ఈ కిచకున్ని అరెస్టు చేసిన పోలీసులు కేసు నమోదు చేసారు. ఈ సంఘటన రాచకొండ కమిషనరేట్ మేడిపల్లి పీఎస్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మేడిపల్లి సాయినగర్ లో నివాసం ఉంటున్న ఓ వ్యక్తి హస్టల్ లో ఉండి చదువుకుంటున్న తన మైనర్ కూతురును ఇంట్లో తల్లి లేని సమయంలో బలాత్కారం చేశాడు. అనంతరం జరిగిన విషయం పక్కింటి మహిళకు తెలియడంతో పోలీసులకు సమాచారం ఇచ్చింది. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు జరిపి నిందితుడ్ని అదుపులోకి తీసుకుని పోక్సో చట్టం ప్రకారం కేసు నమోదు చేశారు.

# కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు

## అధికారులతో సమీక్షించిన సిఎం రేవంత్

హైదరాబాద్: కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ పనుల పురోగతిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షించారు. జిల్లా సాగు నీటి ప్రాజెక్టు లపైన ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సిఎం సూచించారు. కొడంగల్ లో ఫిష్ మార్కెట్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశం ఇచ్చారు. అలాగే మద్దూరు రెసిడెన్షియల్ క్యాంపస్ నిర్మాణం పై పలు సూచనలు చేసారు. ఇక నుంచి కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులపై ప్రతీ నాలుగు వారాలకోసారి రివ్యూ చేస్తాననని సిఎం తెలిపారు. పాలమూరు ప్రాజెక్టుల పూర్తికి ఇటీవల ప్రత్యేక శ్రద్ధ పెట్టిన సిఎం రేవంత్ తన సొంత నియోజకవర్గంలో పనులపై స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.

# తూర్పులో ఎడతెరిపిలేని వర్షాలు

## జలదిగ్బంధంలో పలు ప్రాంతాలు

**కాకినాడ:** గత రాత్రి నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు తూర్పు గోదావరి జిల్లాలో పలు ప్రాంతాలు నీట మునిగాయి. రోడ్లు, డ్రైన్లు పూర్తిగా జలమయమయ్యాయి. డ్రైనేజీలు పూర్తిగా నిండిపోవడంతో రోడ్లపై నుండి భారీ వరద నీరు ప్రవహిస్తున్నాయి. ఇళ్ళ ముందు వరద నీరు చేరింది. పలు ప్రాంతాల్లో ప్రజల జీవనం స్తంభించిపోయింది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు. నల్లజర్ల మండలం ఆవుపాడు వద్ద పోలవరం కుడి కాలువ గట్టు ధ్వంసమైంది.

నల్లజర్లలో కురుస్తున్న భారీ వర్షాలకు విద్యార్థులు అనేక ఇక్కట్లు పడ్డారు. తల్లిదండ్రులు వారిని, బడికి పంపేందుకు నానా అవస్థలు పడ్డారు. ఓకే మోటారు సైకిల్ పై ముగ్గురు పిల్లలు ఎక్కించుకుని మూడు గొడుగులతో తడుస్తూ ఓ తండ్రి ప్రయాణం చేస్తున్న దృశ్యం పలువురిని ఆశ్చర్యపరిచింది. గురువారం ఉదయం అనంతపల్లి హైస్కూల్ కు ఆ విద్యార్థులను తండ్రి ఎలాగైతే గమ్యానికి చేర్చాడు. వర్షాకాలం ప్రమాదపు అంచుల్లో విద్యార్థుల ప్రయాణాలు చేస్తున్నారు. అధికారులు ఇటువంటి సమయంలో సెలవు ప్రకటిస్తే బాగుంటుందని తల్లిదండ్రులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు

# హెల్త్ మేళ

## పాల్గొన్న కార్పొరేటర్ కొలుకుల జగన్



**కుత్బుల్లాపూర్ జూలై 18 (మన సాక్షి)**

కుత్బుల్లాపూర్ నియోజకవగం కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆయుష్మాన్ భారత్ లో భాగంగా హెల్త్ మేళ జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని మగ్దుమ్ నగర్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలు పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వ%శీ% లో పేద ప్రజలకు ఉచిత వైద్యాన్ని అందించడమే ధ్యేయంగా బస్తీ దవాఖానాలు, కంటి వెలుగు లాంటి ఎన్నో కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొలుకుల జైహింద్, పిల్లి ఆంజనేయులు, బ్రహ్మానంద చారి, రవీందర్ రెడ్డి, సంతోష్.మనోహర్ చారి, శ్రీనివాస్ చారి, అప్పిరెడ్డి, ముఖేష్, మైలారం రాజు, డాక్టర్ . శంకర్. ఏఎన్ఎం. లలిత. ఆశ వర్కర్లు. శ్రీలత గాయత్రి మౌనిక. కళ్యాణి. రత్నమ్మ. తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్లకు వేతనం రూ.18 వేలు ఇవ్వాలి

**కూకట్ పల్లి, జూలై 18,మన సాక్షి**



కూకట్ పల్లి నియోజకవర్గం ఆశావర్కర్లు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును ఆశ వర్కర్స్ గురువారం కలిసి తమ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు ఎదుర్కొంటున్న సమస్యలను డిమాండ్లను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గడిచిన ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కూడా నెరవేర్చడం లేదని ఆశా వర్కర్లు పేర్కొన్నారు. ఆశా వర్కర్లు సమస్యలను విని స్పందించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు గారు రాష్ట్రంలోని ఆశా వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేందుకు అవసరమైతే బిఆర్ఎస్ పార్టీ తరపున అసెంబ్లీలో చర్చించి తగిన న్యాయం జరిగేలా చూస్తామని, ఆశా వర్కర్ల సమస్యలను మాజీ మంత్రివర్యులు హరిష్ రావు దృష్టికి తీసుకువెళ్లి అసెంబ్లీలో ప్రస్తావిస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు ఆశా వర్కర్ల సమస్యలపై స్పందించాలని రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వాన్ని నిలదీయాలని కోరుతూ హరిషరావుకు లేఖ రాయడంతో పాటు నేరుగా లేఖను అందజేశారు.

# టీఎస్ యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు

**చింతపల్లి,జులై 18,మన సాక్షి:**



ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం టీఎస్. యుటిఎఫ్. ఎల్లవేళలా పనిచేస్తుందని టీఎస్. యుటిఎఫ్.జిల్లా కార్యదర్శులు కె. కృష్ణారెడ్డి కె. యాదగిరి లు అన్నారు. గురువారం చింతపల్లి మండల పరిధిలోని వీటి నగర్, కోరమేడు, కురంపల్లి, వింజమూర్, చింతపల్లి, మోడల్ పాఠశాల, కస్తూర్బా గాంధీ పాఠశాల, లో ని ఉపాధ్యాయని ఉపాధ్యాయులను కలుసుకొని సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కే కృష్ణారెడ్డి కే. యాదగిరి మాట్లాడుతూ గత నెలలో జరిగిన ఎస్ జి టి బదిలీలలో ప్రభుత్వం రేష్నలైజేషన్ అమలు చేసిందని తద్వారా ప్రస్తుతం పిల్లలు ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని ప్రభుత్వ బడుల మీద నమ్మకంతో చేరిన విద్యార్థులకు విద్యా బోధన సంకట స్థితిలో ఉన్నదని ఆవేదన వ్యక్తపరిచారు. అదేవిధంగా పాఠశాల లో స్థానిక సంస్థలకు పారిశుద్ధ్య పనులు అప్పగించడం ద్వారా వారు సరైన సమయంలో పాఠశాలను పరచకపోవడంతో పాఠశాలలో పారిశుధ్య లోపం కనిపిస్తుందని ఆవేదన వ్యక్తపరిచారు..అదేవిధంగా మోడల్ స్కూల్ పాఠశాల ఉపాధ్యాయులకు 010 వర్తింపచేయాలని బదిలీలు నిర్వహించాలని, సమాన పనికి సమాన వేతనం అందించాలని డిమాండ్ చేశారు. కస్తూరిబా పాఠశాలలో పనిచేస్తున్న బోధన మరియు బోధ నేతర సిబ్బందికి మినిమం స్కేల్ వర్తింపచేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి మండల టీఎస్. యుటిఎఫ్ అధ్యక్షులు ఎస్ నారాయణ, కొండమల్లేపల్లి అధ్యక్షులు జి. శ్రీరాములు, మండల కోశాధికారి స్వామిసంపత్, దేవకుమార్, గోవర్ధన్, చిన్న వెంకటేశ్వర్లు, సుందరయ్య, కుర్మేడ్ ప్రధానోపాధ్యాయులు అనంతరెడ్డి, చింతపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు రామావత్ లక్ష్మి, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ ఎస్. వాసవి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రైస్ ఉన్నిసా బేగం ఉపాధ్యాయ ని ఉపాధ్యాయులు సునీల్, గౌతం, శ్రీనివాస్, సులేమాన్,శ్రీదేవి, మంజుశ్రీ, సుమతి, మల్లేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు సంబరాలు

**మునగాల,జులై 18,మన సాక్షి :**



మునగాల మండల బరాకత్ గూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కాలే సామెల్ ఆధ్వర్యంలో రైతురుణాలమాఫీ , రైతుసంబరాల ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, జిల్లామంత్రి నల్లమాద ఉత్తంకుమార్ రెడ్డి, చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుని రాజుని చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్య లక్ష్యం అని తెలంగాణరాష్ట్రంలో గత బీ ర్ యస్ ప్రభుత్వం పది సంవత్సరాలు పరిపాలనచేసినా ఇలాంటి కార్యక్రమాన్ని చేపట్ట లేకపోయారని, అది ఒక కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని,గతంలోఉమ్మడి ఆంధ్రప్రదేశ్ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి, కి ప్రస్తుతం ఉన్న తెలంగాణరాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి మాత్రమే సాధ్యమైందని అన్నారు. త్వరలోనే తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల్లో ఇచ్చినటువంటి వాగ్దానాలన్నిటిని అమలుచేసే సత్తా కాంగ్రెస్ ప్రభుత్వానికిఉందనివారుఈ సందర్భంగాఅన్నార. ఈకార్యక్రమంలో రణబోతు వీరారెడ్డి, ఓరుగంటి రవి, ఉప్పుల ఇంద్ర రెడ్డి, చేగుండి శ్రీనివాస్, అలుగుబెల్లి కరుణాకర్ రెడ్డి,మాదాసు నాగయ్య,బోనాల శ్రీను, బోనాల కోటేష్, సిరికొండ రాంబాబు, బత్తుల మధు, షేక్ యూసఫ్ పాషా, షేక్ ఇమామ్ వలి, షేక్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల మనసు చూరగొన్నప్పుడే గుర్తింపు లభిస్తుంది

- ఎంఈఓ బాలాజీ నాయక్



**వేములపల్లి,జూలై 18, మన సాక్షి:**

మండలంలోని రావులపెంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు బదిలీ,పదోన్నతి పై వెళ్లిన ఉపాధ్యాయులకు ఆత్మీయ సన్మానోత్సవం ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్ నాయక్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ బాలాజీ నాయక్ మాట్లాడుతూ... ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేసి, విద్యార్థుల మనసులో చోటు సంపాదించి, వారి మనసు చూరగొన్నప్పుడే వారికి నిజమైన గుర్తింపు అని ఉపాధ్యాయులు ఎక్కడికి వెళ్ళినా విద్యార్థుల మనసు చూరగొనే విధంగా పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దొంతి రెడ్డి వెంకట్ రెడ్డి,సన్మాన గ్రహితలు యేలేటి వినోద్ కుమార్ , గుడిపాటి కోటయ్య, నల్లమేకల వెంకయ్య, పెండెం నాగలక్ష్మి ఉపాధ్యాయులు జగన్మోహన్ , అమరేందర్ రెడ్డి, కృష్ణయ్య, శ్రీధర్ కుమార్, చైతన్య లత, విజయ నిర్మల,జనార్ధన్, జయమ్మ, ఖమ్రున్నిసా, వసుంధర , దేవేందర్ రెడ్డి, సైదులు, సక్కుబాయి విద్యార్థులు, గ్రామస్థులు రవి కుమార్ , సతీష్, పవన్ , వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి

## - ఎమ్మెల్యేకు ఆశాల వినతి

**మిర్యాలగూడ టౌన్,జూలై 18, మన సాక్షి:**



ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డా. మల్లు గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ సమ్మె కాలంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. ఆశా వర్కర్లకు కనీస వేతనం 18 వేలు ఇవ్వాలని, ఆశలకు నష్టం కల్గించే పరీక్షను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బీసీ వ్యాక్సినేషన్ లో పని తక్కువ పారితోషకం ఇవ్వాలన్నారు. ఆశా వర్కర్లకు 50 లక్షల రూపాయలు ఇన్స్యూరెన్స్ సౌకర్యం కల్పించాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు ఇవ్వాలని కోరారు ఆశా వర్కర్లు చనిపోతే మట్టి ఖర్చులు కింద 50 వేలు ఇవ్వాలన్నారు. అర్హత కలిగిన ఆశాలకు పదోన్నతి కల్పించాలన్నారు. ప్రతి సంవత్సరం 20 రోజులు వేతనంతో కూడిన క్యాజువల్ సెలవులు ఇవ్వాలని ఆరు నెలల మెడికల్ సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆశ వర్కర్లు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఆశా వర్కర్ల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారాన్ని కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు బైరం దయానంద్ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మహేశ్వరి, మండల, దామరచర్ల మండలం నాయకురాలు రమణకుమారి, పద్మ, గౌసియా, శారద, వేములపల్లి ఆశలు విగ్నేశ్వరి, బంగారు గడ్డ వసంత, జయమ్మ, నాగలక్ష్మి, నిర్మల, ప్రకాష్ నగర్ ఆశాలు జ్యోతి, మంగతాయి, అడవిదేవలపల్లి జానకమ్మ, సావిత్రమ్మ పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

**ఆర్వపల్లి,జూలై 18,మన సాక్షి:**



సమాజంలో ఎక్కువగా సైబర్ నేరాలు జరుగుతున్నాయని వాటిపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నట్లు అర్వపల్లి ఎస్సై యాకూబ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సూర్యాపేట జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాలతో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బ్యాంకు ఖాతా ఏటీఎం వివరాలను ఓటిపి వివరాలను అపరిచిత వ్యక్తులకు చెప్పొద్దని అన్నారు, సెల్ ఫోన్ లో వచ్చే రకరకాల మెసేజ్ లను ఓపెన్ చేయొద్దని ,1930 నెంబర్ కు ఫోన్ చేస్తే సైబర్ నేరాలు వివరాలు తెలుస్తాయని అన్నారు, విద్యార్థులు ఇబ్బందులు కలిగితే 100 ఫోన్ చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ మేకల రాములు, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు విజయలక్ష్మి, వ్యాయామ ఉపాధ్యాయుడు మల్లేష్, కళాబృందం ఇన్చార్జ్, ఎల్లయ్య, గోపి,కృష్ణ చారి, నాగార్జున పాల్గొన్నారు.

## రైతులకు రుణమాఫీ చారిత్రాత్మక ఘట్టం



**అనంతగిరి, జూలై 18, మన సాక్షి:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణ మాఫీ నిధుల విడుదల సందర్భంగా అనంతగిరి మండల కేంద్రంలోని త్రిపురారా%శీ% గ్రామ%శీ%లో రైతు వేదిక లో నిర్వహించిన రైతు రుణ మాఫీ వేడుకల్లో పాల్గొన్న అనంతగిరి మండల పార్టీ అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి,ఎంపీపీ చుండూరి వెంకటేశ్వరరావు,వారి వెంట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట్ రెడ్డి బాబు నాయక్ బుర్ర పుల్లా రెడ్డి కొండపల్లి వాసు బుర్ర నర్సిరెడ్డి అధ్యక్షులు గోపాల్ రెడ్డి స్వరూప రెడ్డి ఈధులా కృష్ణయ్య కిసాన్ సెల్ అధ్యక్షులు రవినాయక్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాగుల్ మీరా,ప్రధానా కార్యదర్శి నాగేంద్రబాబు,మైనారిటీ సెల్ అధ్యక్షులు దస్తగిరి కత్రం నాగేందర్ రెడ్డి కత్రం జ్ఞానందర్ రెడ్డి తధీతురులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు దుస్తులు,నోట్ బుక్స్ పంపిణి




**శాలిగౌరారం,జూలై 18,మనసాక్షి:**

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండలం లోని శాలిగౌరారం మార్కెట్, శాలిగౌరారం ప్రాథమిక, మనిమద్దె ప్రాథమిక,జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులకు దుస్తులు,నోట్ బుక్స్, పెన్నులు పెన్సిల్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా లయన్స్ ప్రతినిదులు మాట్లాడుతూ విద్యార్థులు క్రమ శిక్షణ తో విద్యనభ్యశించి మంచి పౌరులుగా ఎదుగాలన్నారు. ఈ కార్యక్రమం లో దాత లయన్ ఎర్ర శంబులింగారెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డెంకల సత్యనారాయణ, మారోజు వెంకటాచారి,కోశాధికారి వడ్లకొండ బిక్షం, ఉపాధ్యక్షులు రాపాక రాజు,చార్టర్ ప్రసిడెంట్ బుడిగె శ్రీనివాసులు, దాచావరం జగదీష్ బాబు, గండూరి విజయలక్ష్మి, ప్రధానోపాధ్యాలు ముషం శ్రీనివాస్, డప్పు సోమనర్సయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ తోటలను సాగు చేయాలి

- జూనియర్ మేనేజర్ శశి కుమార్

**సూర్యాపేట రూరల్,జులై 18,మన సాక్షి:**



అధిక ఆదాయం వచ్చే ఆయిల్ పామ్ తోటలను సాగుచేసినట్లు అయితే ఆర్థికంగా అభివృద్ధి సాదించ వచ్చు అని పతంజలి ఆయిల్ పామ్ కంపెనీ జూనియర్ మేనేజర్ వి శశి కుమార్ అన్నారు. బుధవారం ఆయిల్ పామ్ మేఘ ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా సూర్యాపేట మండలం రాజా నాయక్ తండాలో లూనాట్ దయానంద్ వ్యవసాయ క్షేత్రం లో నూతనంగా ఆయిల్ పామ్ మొక్కలు నాటే కార్యక్రమంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి వసతి ఉన్న రైతులు ఆయిల్ ఫామ్ తోటలను సాగు చేసి అధిక ఆదాయం పొందాల న్నారు. ఈ ప్రాంతం లోని రైతు లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వలు అందించే రాయితిలను సద్వినియోగం చేసుకొని ఆయిల్ ఫామ్ తోటలను సాగుచేసి అధిక ఆదాయం పొందాలని కోరారు. ఈ పంటకు కూలీ ఖర్చులు తక్కువ,కోతుల, బెడదలేద అన్నారు. ఆయిల్ ఫామ్ పంటను ప్రభుత్వం నిర్ణయుంచిన ధరకు ప్రభుత్వం నియమించిన కంపెనీ వారే విక్రయస్తారని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి శాంత,పతంజలి ఆయిల్ పామ్ క్షేత్ర సహాయకులు యానాల సుధాకర్ రెడ్డి తో పాటు పలువురు రైతులు పాలుగోన్నారు.

## రేవంత్ రెడ్డి,రాహుల్ గాంధీ చిత్ర పటానికి పాలాభిషేకం



**మిర్యాలగూడ టౌన్,జూలై 18, మన సాక్షి:**

మిర్యాలగూడ మండలం జంకుతండాలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,రైతుల ఆధ్వర్యంలో 2లక్షల రుణ మాఫీ చేసిన రాష్ట్రముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి,పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ దేశ చరిత్రలో 2లక్షల రుణ మాఫీ చేస్తామని హామీ ఇచ్చి ఒకేసారి చేసి చూపించిన మహా నేత రేవంత్ రెడ్డి అని అన్నారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడంలో కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని అన్నారు. ఒకేసారి రుణ మాఫీతో రైతుల ముఖాల్లో ఆనందం వెల్లువిరుస్తుందనీ చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సైదిరెడ్డి, మంగ్లనాయక్, లచ్చిరాం నాయక్, రజినిదశరథ్ నాయక్,సునీత భీమ్లు నాయక్, చందు నాయక్,రమేష్ నాయక్, బాలాజి నాయక్, చీన నాయక్, పాండు నాయక్,మహేందర్ నాయక్,నరేష్ నాయక్,శ్రీను నాయక్,తదితరులు పాల్గొన్నారు

## రైతులకు రుణమాఫీ చారిత్రాత్మక ఘట్టం

**అర్వపల్లి,జూలై 18,మన సాక్షి:**



రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేయడం దేశ చరిత్రలోనే మరుపురాని మరిచిపోని చారిత్రాత్మక ఘట్టం,అని కాంగ్రెస్ నాయకుడు నర్సింగ వెంకటేశ్వర్లు గౌడ్ అన్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో జాజిరెడ్డిగూడెం మండల కేంద్రం లో రైతులందరూ సంబరాలు చేసుకున్నారు, గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ఒకేసారి రుణమాఫీ చేయడం, మళ్లీ ఇప్పుడు రేవంత్ రెడ్డి చేయడం కాంగ్రెస్ పార్టీకే ఘనత దక్కిందని అన్నారు.రైతు రుణమాఫీ తో పాటు అర్హులైన రైతులందరికీ రైతు భరోసా కూడా త్వరలోనే ఇస్తారని అన్నారు. 10 సంవత్సరాలు పరిపాలించి పది రూపాయలు కూడా మాఫీ చేయని ప్రతిపక్షా నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకత్వాన్ని అభినందించాలని అన్నారు. ఈ సంబరాల్లో కాంగ్రెస్ నాయకులు, నర్సింగ్ లింగయ్య, జేరిపోతుల లక్ష్మణ్ గౌడ్, తాటిపాముల జలంధర్, నరేష్, సూరి సైదులు ముదిరాజ్, పెద్ద కోటి పాల్గొన్నారు

## ఎన్నికల హామీల అమలుకై వ్యవసాయ కార్మికులు పోరాడాలి

**మఠంపల్లి,జులై 18,మన సాక్షి:**



ఎన్నికల సందర్భంగా వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తామని నేటి ముఖ్యమంత్రి నాటి సభలో హామీ ఇచ్చారని, ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం నాడు ఆయన మఠంపల్లి మండల కేంద్రంలో మండల సిపిఐ కార్యదర్శి అమరారపు పున్నయ్యతో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ పేదలకు ఇండ్లస్థలాలు, ఇండ్ల నిర్మాణానికి ఆరు లక్ష రూపాయలు అందించాలని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కొరకు ప్రభుత్వం ఐదు లక్షల ఆర్థిక సహాయం ప్రకటించిందని, కానీ దారిద్ర్యరేఖకు దిగువన జీవిస్తున్న వ్యవసాయ కార్మికులకు అదనంగా మరో లక్ష రూపాయలు అందించి ఆదుకోవాలని, వ్యవసాయ కార్మికులకు జీవించేందుకు రెక్కలు తప్ప మరి ఇతర జీవనాధారం లేదని, వ్యవసాయ%శీ% యాంత్రీకరణ అయిన తరువాత వ్యవసాయ కార్మికులకు చేసేందుకు పని దొరకక పట్టణాలకు వలస వెళుతున్నారని, పట్టణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేయడం వల్లవారి పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణ ప్రాంతాల్లోని స్లమ్ ఏరియాలో జీవిస్తున్న వ్యవసాయ కార్మికుల కుటుంబాల వారికి ఉపాధి హామీ పథకాన్ని వర్తింపజేసేవిధంగా ప్రభుత్వం చట్టం చేయాలని,గత పది సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలో రేషన్ కార్డు ఇవ్వకుండా గత పాలకులు ప్రజలను నానా ఇబ్బందులు పెట్టారనితక్షణమే అర్హత కలిగిన అందరికీ నూతన రేషన్ కార్డుల జారీ ప్రక్రియను ప్రారంభించాలని, ఆగస్టు మూడు మరియు నాలుగవ తేదీలలో వేములవాడలో జరగనున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ధనుంజయ నాయుడు కోరారు.

# 31 వేల కోట్లతో రైతు రుణమాఫీ



## చరిత్ర సృష్టించిన తెలంగాణ రాష్ట్రం

## మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



**నల్లగొండ,జూలై 18, మన సాక్షి:**

రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల రూపాయల లోపు బ్యాంకు రుణాలు ఉన్న రైతుల రుణాలను మాఫీ చేస్తూ ఉత్తర్వులు జారీచేసిన నేపథ్యంలో మొదటి విడత లక్ష రూపాయల లోపు రుణాల నిధుల విడుదల సందర్భంగా గురువారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని రైతు వేదికలో నిధుల విడుదల కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా నల్గొండ జిల్లా కేంద్రంలో ఎం ఎన్ ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన రైతు రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమానికి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హైదరాబాద్ నుండి ఆయా జిల్లాల లోని రైతులతో రుణమాఫీపై ముఖాముఖి మాట్లాడారు. నల్గొండ జిల్లా, తిప్పర్తి మండలానికి చెందిన రాజు అనే రైతుతో సైతం రాష్ట్ర ముఖ్యమంత్రి రుణమాఫీ పై మాట్లాడారు

ఈ సందర్భంగా రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ సందర్భంగా నిర్వహిస్తున్న సదస్సులో భాగంగా 5 కిలోమీటర్ల మేర నల్గొండ జిల్లా కేంద్రంలో ర్యాలీ తీయడం జరిగిందని, తనే స్వయంగా ట్రాక్టర్ నడుపుతూ వేదిక వద్దకు రాగా, వేలాది మంది రైతులు స్వచ్ఛందంగా తరలివచ్చారని తెలిపారు. రైతు రుణమాఫీ ద్వారా నల్గొండ జిల్లాలో 83121 మంది రైతుల బ్యాంకు ఖాతాలలో 78,757 కుటుంబాలకు రుణమాఫీ జరిగిందని, 481.63 కోట్ల రూపాయలు ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం నల్గొండ జిల్లాకు కేటాయించిందని మంత్రి వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం 31 వేల కోట్ల రూపాయల రైతుల రుణాలు మాఫీ చేయడం దేశ చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో చేసిన సాహసోపేత కార్యక్రమం అన్నారు.

రైతులు అప్పులపాలు కాకూడదన్న ఉద్దేశంతోనే రుణమాఫీ కార్యక్రమాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. పేదవాడికి, ఆపదలో ఉన్న వాడికి ,ప్రజలకు ఎల్లప్పుడూ తను అండగా ఉంటానని, రుణ మాఫీ కింద అత్యధికంగా నల్గొండ జిల్లాకు 481.63 కోట్ల రూపాయలు రాష్ట్రంలోనే అత్యధికంగా ఎక్కువ మొత్తంలో నిధులు వచ్చింది నల్గొండ జిల్లాకే నని, రాబోయే రోజులలో వివిధ పథకాల కింద మరిన్ని ఎక్కువ నిధులు తీసుకువచ్చి జిల్లా ప్రజలకు అండగా ఉంటానని తెలిపారు. రుణమాఫీకి సంబంధించి రైతుల ఖాతాలలో నిధులు జమ కాకపోయినా, లేదా ఎవరైనా బ్యాంకరు పాత బాకీ కింద జమ చేసుకున్న నేరుగా తనకు గాని, జిల్లా కలెక్టర్ కు గాని ఫోన్ చేయవచ్చని మంత్రి వెల్లడించారు. మరో వారం రోజుల్లో లక్షన్నర లోపు రుణాలు ఉన్న వారి రైతుల రుణాలు మాఫీ అయితాయని,, ఆ తర్వాత వారంలో 2 లక్షల వరకు రుణాలు ఉన్న రైతుల రుణమాఫీ చేయడం జరుగుతుందని, ఆగస్టు చివరినాటికి రెండు లక్షల లోపు రుణాలు ఉన్న రైతులందరి రుణాలను మాఫీ చేస్తామని స్పష్టం చేశారు. జిల్లాలో పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పన ,తరగతి గదుల నిర్మాణం వంటి వాటికీ 60 కోట్ల రూపాయలతో పనులు చేపట్టడం జరిగిందని, అన్ని పాఠశాలల్లో డిజిటల్ తరగతుల నిర్వహణకు సమాలోచన చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు.ఎస్ ఎల్ బి సి సొరంగం , బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టు పూర్తి కోసం గ్రీన్ ఛానల్ లో నిధులను పెట్టించి 26 నెలల్లో పనులు పూర్తిచేసేలా రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారని మంత్రి వెల్లడించారు.

జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రైతు పంట రుణాల మాఫీలో భాగంగా లక్ష రూపాయల లోపు రుణాలు ఉన్న రైతులందరికీ ఈరోజే వారి బ్యాంకు ఖాతాలలో నిధులు జమ అవుతాయని తెలిపారు. ఈ విషయమై గురువారం ఉదయమే బ్యాంకర్లతో సమావేశం నిర్వహించడం జరిగిందని, లక్ష వరకు రుణమాఫీ ఖాతాలలో జమ చేయాలని ఎట్టి పరిస్థితులలో రైతు రుణమాఫీ నిధులను ఇతర లోన్లకు పట్టుకోవద్దని స్పష్టం చేశామని, నేరుగా రైతుల ఖాతాలోని వేయాలని, రైతులను ఇబ్బందులు పెట్టవద్దని కోరినట్లు తెలిపారు.

ఏదైనా సాంకేతిక సమస్య వల్ల రైతుల ఖాతాలలో నిధులు జమ కానట్లయితే జిల్లా స్థాయిలో ఐదు మంది అధికారులతో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని ,ఆ సెల్ లో ఏర్పాటు చేసిన సెల్ ఫోన్ నెంబర్ 7288800023 నంబర్ కు ఫోన్ ద్వారా సంప్రదించాలని ఆయన కోరారు. వచ్చే సోమవారం నుండి వారం రోజులపాటు రుణమాఫీ పొందిన రైతుల రుణాలను రెన్యువల్ చేసే స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని చేపట్టాలని బ్యాంకర్లతో కోరినట్లు ఆయన వెల్లడించారు .అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, మాజీ జెడ్పిటిసి ,మార్కెట్ కమిటీ చైర్మన్,ఇతర ప్రజా ప్రతినిధులు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్, వ్యవసాయ అధికారులు, తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## పిడుగుపాటుతో అన్నదమ్ములు మృతి

**దమ్మపేట జులై 18 మన సాక్షి:**



దమ్మపేట : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం జమేదారు బంజర్ గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. భారీ వర్షం నేపథ్యంలో ఎర్రన్నపేట గ్రామ శివారులో ఉన్న వారి పొలం దగ్గరికి వెళ్లిన అన్నాదమ్ములు పిడుగుపాటుకు బలయ్యారు.జమేదారు బంజర గ్రామానికి చెందిన బుర్ర చందు (15), సిద్దు (13) అనే ఇద్దరు అన్నదమ్ములు పొలం వద్దకు వెళ్లగా అదే సమయంలో వారిపై పిడుగు పడడంతో ఇద్దరు షాక్ గురై అక్కడికక్కడే మృతిచెందారు. ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు పిడుగుపాటుకు గురై మృతి చెందడంతో కుటుంబ సభ్యులు తీవ్ర సోకసముద్రంలో మునిగిపోయారు. జమేదారు బంజర్ గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి.

## చిన్న గూడూరులో రుణమాఫీ సంబరాలు

**చిన్న గూడూరు జులై 18 మన సాక్షీ**



చిన్నగూడూరు మండల కేంద్రంలో మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు రుణమాఫీ చేస్తానని ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేశారని,కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ అని నిరూపించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రు నాయక్ చిత్రపటానికి డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్ ఆధ్వర్యంలో దాశరధి సెంటర్ చిన్న గూడూరులో పాలాభిషేకం చేయడం జరిగింది. అనంతరం గునిగంటి కమలాకర్ మాట్లాడుతూ... బడుగు బలహీన వర్గాలకు ఎస్సీ ఎస్టీ పేద వర్గాలకు అభివృద్ధికి దోహదపడే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిన రేవంత్ రెడ్డి కి ప్రత్యేకంగా డోర్నకల్ నియోజకవర్గ ప్రజల తరపున అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి చిన్నగూడూరు మండల అధ్యక్షుడు గాడి పల్లి అనిల్, కాంగ్రెస్ మండల కార్యదర్శి నగేష్ గౌడ్, గ్రామ పార్టీఅధ్యక్షులు రమేష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆధాం,కిసాన్ అధ్యక్షులు కొత్త శేఖర్, గ్రామ ఉపాధ్యక్షులు ఉప్పలయ్య, బీసీ సెల్ గ్రామ అధ్యక్షులు గుండ్ల నిరంజన్, దాసరి శ్రీను, జంపాల శ్రీను, మండల మహిళా అధ్యక్షురాలు శోభారాణి, పిల్లి వీరన్న, మండల శ్రీను, మాజీ సర్పంచ్ వెంకన్న, కుమ్మరి బ్రహ్మం, జేఏసీ అనిల్ తదితరులు పాల్గొన్నారు

## రోడ్డుపై గుంతల పూడ్చివేత

**మహబూబాబాద్ జిల్లా జూలై 18 మన సాక్షీ**



మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీస్ ఆదేశాలమేరకు తొర్రుర్ దంతాలపల్లి మరిపెడ పోలీస్ స్టేషన్స్ పరిధిలో ఉన్న జాతీయ ప్రధాన రహదారి 563 సుమారు 45 కిలోమీటర్లు ప్రధాన రహదారి పై ఏర్పడిన క్రాక్స్ గుంతలను తొర్రుర్ సీఐ సంజీవ తొర్రుర్ ఎస్.ఐ జగదీష్, దంతాలపల్లి ఎస్ఐ రాజు సైట్ మేనేజర్ కిరణ్ తో కలసి సందర్శించారు జాతీయ ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలు ప్రమాదాలకు నిలయంగా మారడం తో మహబూబాబాద్ జిల్లా పోలీస్ యంత్రాంగం రంగంలోకి దిగి గుంతలు పుడ్చే కార్యక్రమం నిర్వహించడం జరిగింది గ్రామాల శివారులో రోడ్డు కటింగ్ చేసి వదిలివేయడంతో ప్రమాదకరంగా మారి రాత్రివేళ వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు ఈ సందర్భంగా తొర్రుర్ సీఐ మాట్లాడుతూ జాతీయ ప్రధాన రహదారి 563 పై మొత్తం 40 కి పైగా ప్రమాదల ప్రదేశాలు గుర్తించామని అన్నారు మహబూబాబాద్ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరాకు జాతీయ రహదారి సైట్ మేనేజర్ కిరణ్ తో కలసి 45 కిలోమీటర్లవరకు ఉన్న రోడ్డును సందర్శించి పరిశీలించడం జరిగిందని అన్నారు రహదారిపై నిర్మాణ పనులు ప్యాచ్ వర్క్ మారమ్మతులు చేపట్టాలని సైట్ మేనేజర్ తో మాట్లాడటం జరిగిందని ఈ కార్యక్రమం తదితరులు పాల్గొన్నారు

## రైతు రుణమాఫీ ఓ చారిత్రాత్మకం

**చింతపల్లి,జూలై 18,మన సాక్షి:**



ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చడం హర్షించదగ్గ విషయమని పిఎసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య పేర్కొన్నారు.గురువారం చింతపల్లి ఎక్స్ రోడ్ పై రైతులు పెద్ద ఎత్తున పాల్గొని, నినాదాలు చేస్తూ, టపాకాయ కాల్చారు.ఈ సందర్భంగా రైతులకు మండల కేంద్రంలో గల రైతు వేదిక వద్ద టెలి కాన్ఫరెన్స్ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టింది. ఈ కార్యక్రమానికి హాజరైన రైతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టెలికాన్ ఫ్రెండ్స్ విన్న తర్వాత సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రావణ కుమారి, పిఎసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, పిఎసిఎస్ వైస్ చైర్మన్ నల్ల సుధాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఎరుకల వెంకటయ్య గౌడ్, గుండ్లపల్లి నరసింహారెడ్డి, కొప్పుల అశోక్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ రవికుమార్, సాయి రెడ్డిగూడెం మాజీ సర్పంచ్ కేశగోని రవీంద్ర గౌడ్, పి ఎ సి ఎస్ డైరెక్టర్లు ఈ రటి మల్లేష్, వ్యవసాయ శాఖ ఏ ఈ ఓ లు, నరసింహ, మధు, అరుణ, మాధురి, మండలం లోని వివిధ గ్రామాల రైతులు, పలు గ్రామాల మాజీ సర్పంచులు ఎంపీటీసీలు, పలు శాఖల అధికారులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తెలంగాణ రోల్ మోడల్ గా నిలిచిపోతుంది

### - ఎమ్మెల్యే చిట్టెం పర్నిక రెడ్డి.

**నారాయణపేట టౌన్, జూలై 18 మనసాక్షి :-**



దేశంలోనే తెలంగాణ రాష్ట్రం రోల్ మోడల్ గా చరిత్రలో నిలిచిపోతుందన్నారు. జిల్లా కేంద్రంలోని సివిఆర్ భవన్ లో గురువారం రాత్రి ఎమ్మెల్యే చిట్టెం పరిణీకా రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తానని ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట ఇచ్చి నెరవేర్చారు న్నారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం రోల్ మోడల్ గా చరిత్రలో నిలిచిపోతుందన్నారు. మూడు విడతల్లో ఆగస్టు 15 లోపు రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. రైతులు సుఖంగా ఉంటే మనం సుఖంగా ఉంటామని, నారాయణపేట నియోజకవర్గంకు 82.24 కోట్ల రూపాయలు రుణమాఫీ లబ్ధి చేకూరిందని ఎమ్మెల్యే తెలిపారు. నారాయణపేట మండలంలో 14,747, దామరగిద్ద మండలంలో 2,359, ధన్వాడ మండలంలో 2,274, మరికల్ మండలంలో 2,258, కోయిలకొండ మండలములో 3,904 మంది రైతులకు లబ్ధి చేకూరిందన్నారు. గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఒక లక్ష రూపాయలు రుణమాఫీ అయినది. మళ్లీ ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రెండు లక్షల రుణమాఫీ చేశారని ప్రతిపక్షాలకు చెంపపెట్టు అని అన్నారు. జిల్లా కేంద్రంలో కొత్తగా మెటర్నిటీ ఆసుపత్రి, చిన్నపిల్లల ఆసుపత్రి మంజూరు చేయాలని ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నరసింహ నీ కోరామని, త్వరలో ఆసుపత్రి మంజూరు అవుతుందన్నారు. ఆర్టీసీ డిపోలో 30 బస్సులు అవసరం కాగా 10 బస్సులు మంజూరైనాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గంధి అనసూయ కౌన్సిలర్లు ఎండి సలీం మహేష్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు బండి వేణుగోపాల్ జి సుధాకర్ లు పాల్గొన్నారు.

## మిర్యాలగూడలో రుణమాఫీ సంబరాలు

### ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ







**మిర్యాలగూడ, జూలై 18, మన సాక్షి :**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీ చేసినందుకుగాను మిర్యాలగూడ పట్టణంలో రైతులు కాంగ్రెస్ కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఎంపీడీవో కార్యాలయంలోని రైతు వేదికలో సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి రైతులను రుణ విముక్తులను చేశారన్నారు. దేశ చరిత్రలోనే తెలంగాణ ఒక రోల్ మోడల్ గా నిలుస్తుంది అన్నారు. రైతుల సంక్షేమం కాంగ్రెస్ పార్టీ హయాంలోనే జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఏ డి ఏ పోరెడ్డి నాగమణి , కాంగ్రెస్ పార్టీ నాయకులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, నూకల వేణుగోపాల్ రెడ్డి , గాయం ఉపేందర్ రెడ్డి , చిలుకూరి బాలు, దేశిడి శేఖర రెడ్డి, రామకృష్ణ ,శాగ జలంధర్ రెడ్డి, బల్గూరి శ్రీనివాస్, మేడ సురేందర్ రెడ్డి , బంటు లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.